# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -04 కృష్ణా/విజయవాడ ఏప్రిల్ - 2024 పేజీలు - 36 రూ.20.00



# రాష్ట్ర ప్రాతినిధ్యాలు



ఉపాధ్యాయ సమస్యలపై పాఠశాల విద్యాశాఖ కార్యదర్శికి ప్రాతినిధ్యం చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



సమస్యల పరిష్కారం కోరతూ విద్యాశాఖ కమీషనర్‌కు ప్రాతినిధ్యం యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు



మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారం కోరుతూ పై వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సిఇఓకు ప్రాతినిధ్యం



డైరెక్టర్ ఆఫ్ ట్రజరీస్ వారికి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రాతినిధ్యం

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు



అనకాపల్లి



తూర్పుగోదావరి



పశ్చిమగోదావరి



ఏలూరు



ఎన్.టి.ఆర్.



గుంటూరు



నెల్లూరు



తిరుపతి



కడప

# ఐక్యఉపాధ్యాయ

**విద్యా విషయక మాసపత్రిక**

**సంపాదక వర్గం**

**ఎన్.కుమార్ రాజా**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ


**ఈ సంచికలో...**


| | |
|---|---|
| ఒక అమ్మ కావాలి (చిన్నకథ) | - 04 |
| ఏవిఎస్ 23వ వర్ధంతి | - 05 |
| అమ్మ (పుస్తక సమీక్ష) | - 06 |
| మన ఉద్యమ నాయకులు | - 07 |
| ఏవిఎస్ స్మారకోన్యాసం | - 11 |
| ఫిన్‌లాండ్ సంతోషం అందరికీ ఒక సందేశం | - 12 |
| జిబిల జిమ్మిక్కు | - 13 |
| సమ సమాజ స్వాప్నికుడు డా॥ బి.ఆర్... | - 15 |
| మనిషి నిటారుగా నిలబడే జంతువు | - 17 |
| డిప టేబుల్ | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ఉద్యమ వార్తలు | - 18 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 26 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ` | 850-00 |
| 2 సం॥ చందా : | ` | 375-00 |
| సం॥ చందా : | ` | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

**ఐక్యఉపాధ్యాయ**
యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# సామాజిక న్యాయాన్ని పరిరక్షించాలి

సమాజంలో ప్రతివ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు ఉండడం సామాజిక న్యాయం. దేశంలో సామాజిక న్యాయాన్ని పెంపొందించడానికి బీద, బడుగు వర్గాల జనోద్ధరణకు తన జీవితాన్ని ధారపోసిన వ్యక్తి డా॥ బి.ఆర్.అంబేద్కర్. సమాజంలో అంటరానితనానికి వ్యతిరేకంగా వారి ఆత్మ గౌరవం కోసం ఎన్నో ఉద్యమాలను నడిపారు. బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడే రిజర్వేషన్‌లను రాజ్యాంగంలో పొందుపరచడంలో ప్రధానపాత్ర పోషించారు. ఆయన కృషితో వచ్చిన ఫలితాలు ప్రస్తుత కాలంలో ప్రమాదంలో పడుతున్నాయి. పాలకవర్గాలు అనుసరిస్తున్న సరళీకృత విధానాలు సామాజిక న్యాయానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి.

సరళీకృత విధానాలలో భాగంగా ప్రవేటీకరణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ రంగాన్ని దివాళా దిశగా నడిపిస్తున్నారు. భారత రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వరంగంలో మాత్రమే రిజర్వేషన్‌లు అమలు జరుగుతాయి. అటువంటి ప్రభుత్వ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. వత్తిడి తెచ్చినప్పుడో, అవసరమైన సందర్భాల్లోనో మాత్రం ప్రభుత్వరంగంలో కాంట్రాక్ట్, అప్రెంటీస్, పార్ట్‌టైమ్ నియామకాల పేరుతో రిక్రూట్‌మెంట్ జరుపుతున్నారు. రెగ్యులర్ ఉద్యోగాల సంఖ్య క్రమేపి తగ్గుముఖం పడుతున్నది.

ప్రభుత్వరంగాన్ని కార్పొరేటీకరించడం ద్వారా సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారు. ప్రవేట్ రంగంలో వెనుకబడిన, దళిత వర్గాలకు తగినన్ని అవకాశాలు లభించడం లేదు. అన్ని రంగాలలో అందరికీ సమాన అవకాశాలు లభించాలి. ఇందుకు ప్రవేట్‌రంగంలో కూడా సామాజిక న్యాయాన్ని అనుసరించేలా చట్టాలు రూపొందించాలి. అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి.

సరళీకృత విధానాలలో ఆర్థిక సమానత్వానికి అవకాశమే లేదు. బడుగు, బలహీన వర్గాలకు కొంతమేరైన ఆర్థిక స్తోమతనిచ్చే భూ సంస్కరణలు అమలు లోకి రావాలి. దేశ వ్యాప్తంగా మత ఘర్షణలు, కుల వివక్షత, అంటరానితనం వంటి జాడ్యాలు ఇప్పటికీ కొనసాగడమే కాక మరింతగా పెరుగుతున్నాయి. వీటిని త్రిప్పి కొట్టాల్సిన సమయం వచ్చింది.

ఇలాంటి సామాజిక సమస్యలు పరిష్కారం కావాలంటే సామాజిక న్యాయం పరిరక్షించబడాలి. దేశంలో ప్రభుత్వరంగంలోనే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మరింత ఎక్కువగా కల్పించబడాలి. విద్యా, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి. ఇందుకు సామాజిక ఉద్యమాలకు బాసటగా ఉపాధ్యాయ ఉద్యమమూ తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. పాఠశాల విద్యలో, ఉన్నత విద్యలో, ఉపాధ్యాయ రంగంలో సామాజిక న్యాయాన్ని పరిరక్షించడానికి అందరూ సన్నద్ధం కావాలి.

PRINTED AND PUBLISHED BY POKKIREDDI BABU REDDY, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. KUMAR RAJA

చిన్న కథ

# ఒక అమ్మ కావాలి



ఎం.జోగిరాజు
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

క్యారేజీ, వాటర్ బాటిల్ తీసుకుని టైమ్ అయిపోతోంది అనుకుంటూ బడికి బయలు దేరింది టీచర్ మేరీ సులోచన. హెచ్ఎం రిటైర్ అవ్వడంతో రెండు నెలలుగా స్కూల్లో సింగల్ టీచర్గా నెట్టుకొస్తోంది. అన్ని బాధ్యతలు తనపైనే బడడంతో ప్రమోషన్లు, బదిలీలు త్వరగా జరుగితే బాగుండును. ఎవరోకరు తోడు వస్తారు గదా? అని ప్రతిరోజు ఎదురు చూస్తుంది.

బడిలోకి అడుగుపెట్టగానే "గుడ్ మార్నింగ్, టీచర్" అంటూ ఎదురొచ్చారు గోపి, లక్ష్మి. మంచి పిల్లలు వీళ్ళిద్దరూ చక్కగా చదువుతారు, మాట వింటారు అనుకుంటూనే "వెరీ గుడ్ మార్నింగ్ పిల్లలు" అని బదులిస్తూ లోపలకి నడిచింది.

కొంతసేపటికి కడుపునొప్పి అంటూ లక్ష్మి ఏడవడం గమనించింది. "ఏమైంది, ఏం తిన్నావ్ పొద్దున్న?" అని అడిగింది. చెల్లి ఏమి తినలేదు టీచర్, అందుకే ఏడుస్తోంది గోపి. "మీ అమ్మ పొద్దున్న ఏమి పెట్టలేదా?" అడిగేసరికి "మా అమ్మ లేదు టీచర్ చచ్చిపోయింది కదా! మా నాన్న మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. పిన్ని ఏమి పెట్టలేదు. మంచినీళ్లు తాగి వచ్చాం" అనేసరికి మేరీకి కోపం బాధ ఒకేసారి తన్నుకొచ్చాయి. నా దగ్గర బిస్కెట్లు ఉన్నాయి తినండి అంటూ ఇవ్వబోతే "వద్దు టీచర్" అంటూ వెనక్కి జరిగారు పిల్లలిద్దరు. పర్లేదు తినండి అంటూ వాళ్లతో బలవంతంగా తినిపించింది. పిల్లలిద్దరు బిస్కెట్లు తిని కాసిన్ని మంచినీళ్లు తాగి తేరుకున్నారు. పిల్లల ఆకలి గమనించకుండా వ్యవహరించిన ఆ సవతితల్లి మీద పట్టరాని కోపం వచ్చింది మేరీ టీచర్కి...

ఇంటికొచ్చిన తర్వాత విషయమంతా భర్త సుగుణరావుకు చెప్పింది. రేపు వెళ్ళి ఆ సవతి తల్లి మీద పోట్లాడుతాను అంది. "నువ్వు పోట్లాడితే తీరిపోయే సమస్య కాదది, నువ్వు పోట్లాడితే మాత్రం ఆ తల్లి మనస్సు మారుతుందా? ముందు ఏమీ తినకుండా బడికివచ్చే పిల్లల కడుపు ఎలా నింపాలి? ఆ దిశగా ఆలోచించు" అన్నాడు సుగుణరావు.

అవును కదా నేనెంత మూర్ఖురాలిని.. ఇన్నాళ్ళు చదువు ఒక్కటే చెప్తే సరిపోతుంది అనుకున్నాను.. మధ్యాహ్న భోజనం పెట్టే వరకు పిల్లలు మలమలా ఆకలితో మాడుతున్న సంగతి ఆలోచించనేలేదు.. అనుకుంటూ ఆలోచించసాగింది.

కాసేపయ్యాక, నేనొక నిర్ణయం తీసుకున్నాను.. రేపటి నుండి మనం చేసుకున్న బ్రేక్ఫాస్ట్ని బాక్సులో పెట్టుకెళ్లి ఏమీ తినకుండా వచ్చే పిల్లలకి పెడదామనుకుంటున్నాను అంది. మంచి నిర్ణయం అన్నాడు భర్త. నీలా మంచి మనసున్న ప్రతి టీచరూ ఒక "అమ్మ కావాలి". చదువుతోబాటు వాళ్ల అవసరాలు కూడా గమనించాలి అన్నాడు సుగుణరావు సంతోషంగా.

## పదనిస-1

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| * | 1 | * | 2 | 3 | | * | * | 4 | 5 | * | * |
| 6 | | | * | | * | 7 | 8 | | | | * |
| * | | * | 9 | * | 10 | * | | * | * | * | * |
| 11 | * | 12 | * | 13 | | * | | * | 14 | * | 15 |
| * | * | | * | | | * | * | 16 | | * | |
| 17 | | | * | * | | * | * | * | * | | 18 |
| | * | * | 19 | * | 20 | | | * | 21 | * | |
| 22 | | | | * | | * | 23 | | | | * |
| | * | * | * | * | | * | * | * | | * | 24 |
| 25 | | | | * | * | 26 | * | | 27 | * | |
| | * | * | * | * | * | 28 | 29 | | | * | |
| * | 30 | | | | | * | | * | * | 31 | |

**అధారాలు :**

**నిలువు :**

1) చేదు గింజలు (3)
3) మేలు (2)
4) ఒక నక్షత్రం పేరు (2)
5) జలచరం (2)
8) సరస్వతి (3)
9) తమరి యొక్క (1)
10) ఉక్కు మనిషి సర్దార్ (7)
12) పిల్లలు చేసేది (3)
13) కవితలు రాసేవారు (2)
14) హాస్యం అంటే (2)
15) ఒక పాతతరం ఆట, హిట్ సినిమా కూడా (4)
17) చత్తీస్ఘడ్ రాజధాని (6)
19) ఓడలు ఆగే చోటు (2)
21) తెలంగాణా రాజధాని (5)
23) గిన్నె (కింద నుండి (2)
24) ముగ్గు (4)

**అధారాలు :**

**అడ్డం :**

2) నాగాలాండ్ రాజధాని (3)
5) ఒక దుంప అటునుండి (2)
6) బడి మాస్టారుని ఇలా కూడా అంటారు (3)
7) వాల్తేరు నగరం మరోలా (5)
11) నిలువు తొమ్మిదితో ఒక నవల, హిట్ సినిమా (1)
13) అబద్ధం (2)
16) తిల, ఆంగ్లంలో యూ (2)
17) సమైకాంధ్ర చివరి ముఖ్యమంత్రి ఇంటి పేరు (3)
18) సుప్రసిద్ధ రచయిత అటునుండి(2)
20) నీటిని శుభ్రం చేసే ఒక లవణం (3)
22) సినీనటుడు ఈ ముఖ్యమంత్రి (4)
23) సంజీవయ్యగారి ఇంటిపేరు (4)
25) ఆత్రేయపురం ఫేమస్ స్వీట్ (4)
27) ఒక గాయకుడిని ఇలా పిలుస్తారు అటునుండి (2)
28) ఆదిలోనే .... ఇలా అంటారు
30) తెలంగాణా ముఖ్యమంత్రి (5)
31) ఈ జంతువు అపశకునం అని మూఢ నమ్మకం (2)

### పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదకేళి 2024 ఏప్రిల్ 15లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది. (సమాధానాలు వచ్చే సంచికలో..)



# ఏవిఎస్ 23వ వర్ధంతి సభ

**2024 మార్చి 24; శ్రీకాకుళం**

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి శ్రీ అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతి సభ శ్రీకాకుళంలో మార్చి 24న జరిగింది. ఈ సభకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. తొలుత ఏవీఎస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ ఐ.వెంటేశ్వరరావు ప్రారంభిస్తూ 1974లో స్థాపించిన యుటిఎఫ్. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సామాజిక స్పృహతో అనేక పోరాటాలు జరిపింది. ఈ సంఘం కేవలం ఉపాధ్యాయుల జీతాలు, సౌకర్యాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో మార్పులు కోరుకునే సంఘం. ఇందుకోసం, ముందుగా కార్యకర్తల్లో మార్పురావాలి. ముందుతరం నాయకులు ఏవిఎస్, రామిరెడ్డి, మైనేని మొదలైన వారంతా ఆ విధంగా అనుకోబట్టే యుటిఎఫ్ సంఘం నిర్మాణం జరిగింది అన్నారు.

అనంతరం ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ ఏవిఎస్ "కార్ల్‌మార్క్స్ చెప్పినట్లుగా అనేకమంది తత్వవేత్తలు ఈ ప్రపంచాన్ని అనేక విధాలుగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కావలసినది దానిని మార్చడం" అన్న వాక్యాలను అర్థం చేసుకొని ఆచరించారు. ఆచరణ విధానాలను నిరంతరం అధ్యయనం చేసారు. కాబట్టే ఏవిఎస్ గొప్ప నాయకుడు అయ్యారు. ఆయన మార్గదర్శకత్వంలో యు.టి.ఎఫ్. ఒక బలమైన సంఘంగా ఎదిగింది. ఆ బలంతో 2007 సంవత్సరంలో పోటీచేసిన 8 ఎమ్మెల్సీ సీట్లకుగాను ఏడు స్థానాలను గెలుచుకోగలిగింది. నేడు విద్యారంగంలో ప్రైవేటీకరణ జరుగుతున్నదని, ఇప్పటికీ ఉన్నత విద్యారంగంలో 70% ప్రైవేటీకరణ జరిగిందని మరియు రాష్ట్రంలో బడి ఈడు గల పిల్లలు 74 లక్షల మందిలో 38 లక్షల మంది మాత్రమే, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు అని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం తల్లిదండ్రులతో కలసి ఉద్యమించాలని కోరారు.

తరువాత ముఖ్య వక్త మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రమణ్యం "విద్యారంగం-లౌకిక భావజాలం"అనే అంశంపై స్మారకోపన్యాసం చేసారు.

అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన కార్యకర్తలు తమ శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించి సంఘం ఇచ్చిన పిలుపులను అమలు చేయాలి అని విద్యారంగాన్ని కాపాడు కోవడం కోసం కృషి చేయాలి అన్నారు.

ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణోత్సవ సంబరాల్లో ప్రతి నెల ఏదో ఒక జిల్లాలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించాలని నిర్ణయించాము అని చెప్పారు.

ఓ.పి.ఎస్. సాధన కోసం సంఘం ఇచ్చిన కార్యాచరణను నాయకత్వం జరపాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 3వేల మంది సభ్యులతో ప్రారంభించిన యుటిఎఫ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లలో మొత్తంగా లక్షా నలభై వేల సభ్యత్వం కలిగిన అతిపెద్ద సంఘంగా ఉంది అని అన్నారు 50 సంవత్సరాల చరిత్ర కలిగిన సంఘం మరొక 50 సంవత్సరాలు కొనసాగడానికి అవసరమైన కృషిని కార్యకర్తలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాస రావు, సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, ఎస్.మురళీమోహనరావు, ఎన్.అరుణకుమారి, ఎస్.ఎస్.నాయుడు, ఆర్. మోహన్‌రావు, టి.అన్నారాము, ఎస్. కిషోర్‌కుమార్, జి.వి.రమణ, ఎస్.జ్యోతి బసు, బి.సుభాషిణి, వి.శ్రీలక్ష్మి, మాజీ రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, బొడ్డేపల్లి మోహన్ రావు, చౌదరి రవీంద్ర హాజరయ్యారు.

ఈ సందర్భంగా యుటియఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని "మన ఉద్యమ నిర్మాతలు" పుస్తకాన్ని ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకత్వం ఆవిష్కరించారు.




ప్రపంచ సాహిత్యంలో అజరామరంగా నిలిచిపోయే పుస్తకం అమ్మ.

శ్రామిక వర్గ చైతన్యాన్ని, విప్లవ భావజాలాన్ని ప్రజల మెదళ్ళలోకి తీసుకొని వెళ్లగలిగిన గొప్ప సాహిత్య సృష్టి 'అమ్మ'. దీని రచయిత మాక్సిమ్ గోర్కి అసలు పేరు అలెగ్జీ మాక్సిమోవిచ్ పెష్కోవ్.

రష్యా విప్లవంలో జరిగిన యదార్థ సంఘటనల చుట్టూ కొంత కథ ను అల్లి, వివరించాడు రచయిత మాక్సిమ్ గోర్కి. ప్రజల్లో విప్లవ భావాలను మొలకెత్తించాడు అందుకనే లెనిన్ ప్రశంసలు అందుకున్నాడు

1905 రష్యా విప్లవం తొలి ఘట్టం. ఒక ఆదివారం రోజున పీటర్స్ బర్గ్ లోని జార్ చక్రవర్తికి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన వేలాదిమంది కార్మికులపైన కాల్పులు జరపగా వెయ్యిమందిపైగా మరణించారు. అనేక వేలమంది గాయపడ్డారు. దీనిని రక్తసిక్త ఆదివారం అంటారు. మే 1వ తేదీన జరిగిన ఆ యదార్థ సంఘటనే ఈ నవలకు ప్రేరణ అంటాడు రచయిత.

ఫ్యాక్టరీ కార్మికుల సాధారణ జీవన చిత్రణతో ప్రారంభమవుతుంది నవల. పొద్దంతా శారీరక శ్రమ చేయడం వలన కలిగిన అలసట, దానిని మర్చిపోవడం కోసం తాగడం. నిరంతరము శ్రమదోపిడికి గురి అవ్వడం వలన వారి జీవితాల్లో ఏదో ఒక అసంతృప్తి వారి యొక్క మానవ సంబంధాల్లో వ్యక్తం అవుతూ ఉంటుంది. ఒక ఫాక్టరీ , దాని చుట్టూ నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలు. ఫాక్టరీ కూతతో వారికి రోజు ప్రారంభం అవుతుంది.ఇది ఆ గ్రామ చిత్రణ.

ఈ పుస్తకంలో తల్లి పాత్ర పేరు పెలగోయి నీలోవ్నా. విప్లవ చైతన్యానికి ప్రతీక. ఉద్యమ సహచరులు అందరిని తన పిల్లల వలే ప్రేమించిన కారుణ్యమూర్తి.

మొదట్లో ఆమె కూడా మూర్తీభవించిన విషాదానికి ప్రతీక. ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పనిచేసే "మహాయిల్ వ్లాసోవ్ " ఆమె భర్త. అతడు ఒక మొరటు మనిషి. భార్య ను అస్తమానం తిడుతూ, కొడుతూ ఉంటాడు.

ఆర్థిక ఇబ్బందుల వల్లనూ, భర్త పెట్టిన హింసవల్లనూ, కృంగిపోయి బలహీనమైన శరీరం ఆమెది. "దేవుడు అందరినీ అనుగ్రహిస్తాడు" అని నమ్మిన భావవాది.

వారి కొడుకు, "పావెల్ మిహాయి లెవిచ్ వ్లాసోవ్ " ఇతనికి 16 సంవత్సరాల వయసులో తండ్రి చనిపోతాడు.

తర్వాత పావెల్ కూలిపేటలోని అందరు యువకులు వలె తిరిగేవాడు, తాగేవాడు. కానీ అమ్మ ముఖంలోని విషాద ఛాయలు అతని హృదయాన్ని కదిలించాయి. అతనిలో మార్పు వచ్చింది.

ఫ్యాక్టరీ వద్ద ఉన్న మురుగునీటి గుంటను యాజమాన్యమే సొంత ఖర్చుతో తొలగించాలి అనే ఉద్యమానికి పావెల్ నాయకత్వం వహిస్తాడు. పోలీసులు అతనిని అరెస్ట్ చేసినప్పుడు ఆమె మనసు క్షోభిస్తుంది. ఆ పరిస్థితుల్లో విప్లవ సాహిత్యాన్ని, కరపత్రాలను ప్రజలకు, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు అందించే బాధ్యతను తీసుకుంటుంది. ఈ పని పోలీసులు, ఫ్యాక్టరీ యాజమాన్యం కళ్ళుగప్పి అత్యంత చాకచక్యంగా నిర్వహిస్తుంది.

ఉద్యమం కోసం తన కొడుకు నతాషా పట్ల తనకున్న ప్రేమను త్యాగం చేశాడని తెలుసుకొని బాధపడినా, అతని ఔన్నత్యానికి గర్వపడుతుంది. అమ్మ తన నివాసాన్ని పట్టణానికి మారుస్తుంది. సాహిత్యాన్ని అన్ని ప్రాంతాలకు కార్మికులకు రైతులకు అందరికీ చేరవేస్తుంది. ఈ పనిలో ఆమె వివిధ ప్రాంతాలకు తిరిగింది. ఒక పరిపూర్ణమైన విప్లవ మూర్తిగా నిలిచింది. సోఫియా, నతాషా, హెూహెూయ్, రీబిన్ వంటి అనేకమంది కార్యకర్తలను కలిసింది. వారందరినీ తల్లిలా ఆదరిం చింది వారి నుండి అనేక విషయాలను నేర్చుకుంది. కొడుకు ప్రవాసశిక్ష వేసిన తర్వాత ఆమె మాతృ హృదయం ఏడుస్తుంది, అయినా అతని నిర్భయత్వం చూసి గర్వపడుతుంది. అలాంటి కొడుకు ఉన్నందుకు సంతోషించింది. అతని ప్రసంగాన్ని



కె.శ్రీనివాసరావు
ఐక్యఉపాధ్యాయ సబ్ ఎడిటర్

అచ్చువేయించి, కరపత్రాలను ప్రపంచమంతటా పంచిపెట్టాలని ఉబలాట పడుతుంది. మాస్కోకు ప్రయాణమైంది. రైలు పెట్టెలో ఒక గూఢచారి ఆమెను గమనించి స్టేషన్ గార్డుని పిలుచుకుని ఆమె చేతిలో పెట్టెను లాక్కోవడానికి ప్రయత్నించాడు. ఆమె ఒక్కసారిగా పెట్టెను తెరిచి, కరపత్రాలను జనం మీదకు విసిరేసింది. జనం వాటిని తీసుకొని జేబుల్లోను కోట్ల లోపల దాచుకోవడం గమనించింది. ఈ దృశ్యం ఆమెకు కొత్త బలాన్ని ఇచ్చింది జనాల్ని అందర్నీ కలిసికట్టుగా నిలబడి బాధలు దోపిడీ నుండి విముక్తి కోసం పోరాటం చేయండి అంటూ నినదించింది. పోలీసు ఆమె మెడ పట్టుకొని గోడకేసి కొట్టాడు. గూఢచారి ఆమె ముఖం మీద చరిచాడు. రక్తం చిమ్మింది. భుజాల మీద, తల మీద విచక్షణ రహితంగా ఆమెను కొడుతున్నారు .ఆమె శరీరం నిస్సహాయంగా ఊగిసలాడింది, కానీ గుండెల్లో ధైర్యం సడల్లేదు, కళ్ళల్లో మెరుపు తగ్గలేదు. "రక్త సముద్రం కూడా సత్యాన్ని ముంచెయ్యలేదు" అని గర్జించింది.ఎవరో ఆమెకు బిగ్గరగా సమాధానం ఇచ్చారు. "అమ్మా !"అని.

ఆమె గర్జన ఇప్పటికీ ప్రపంచమంతటా మారుమోగుతూనే ఉంది. అమ్మ నవలను చదివిన పాఠకులు ఉత్తేజం పొందుతూనే ఉన్నారు. ఈ నవల ఉద్యమకారులకు ఊతమౌతుంది. విముక్తి గీతాలు వినిపిస్తుంది. అమ్మ ఒక జీవిత సత్యం. శ్రామికవర్గ చైతన్యాన్ని చాటిచెప్పే 'అమ్మ' ప్రతి ఒక్కరు చదవలసిన పుస్తకం.

మన ఉద్యమ నాయకులు



# అమరజీవి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాత, 1974 ఆగష్టు 10వ తేదీ యుటియఫ్ ఆవిర్భవించిన నాటి నుండి 2000 జనవరి 18,19 తేదీలలో కాకినాడలో జరిగిన రజతోత్సవాల వరకు 25 సం॥ల కాలం ఆవిచ్ఛిన్నంగా యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా అప్పారి పనిచేసారు. వీరి గురించి వ్రాయాలంటే అది ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఉద్యమ చరిత్రే అవుతుంది. యుటియఫ్ ఆవిర్భవానికి ముందు 3 సం॥ల కాలం జరిగిన పురిటినొప్పుల పోరాట కాలంలోను, యుటియఫ్ ఆవిర్భవించిన తర్వాత దాని బాల్యం యవ్వనదశలోని ప్రతిఘట్టం లోను ఏవిఎస్ పాత్ర కీలకమైనది. ఆయన యుటియఫ్ నిర్మాతేకాక, శిల్పి కూడా. యుటియఫ్ మొదటి 25 సం॥ల గమనం చెన్నుపాటి వారసత్వ లక్షణాలతో సాగింది.

**బాల్యం-విద్యాభ్యాసం:**

అప్పారి వెంకటస్వామి కోనసీమలోని అమలాపురం పట్టణ పరిధిలోని రావుల చెరువులో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తండ్రి వీరయ్య, తల్లి సత్యవతి. అమలాపురం హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో 8వ తరగతి వరకు చదువుకున్నారు. ఆ తర్వాత 1951-53లో అమలాపురంలోనే ట్రైనింగ్ స్కూల్‌లో హయ్యర్ గ్రేడ్ ట్రైనింగ్ పొందారు. తర్వాత అమలాపురం దగ్గరలోగల వేమవరప్పాడులో ఎయిడెడ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసారు. ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే ఎస్.ఎస్.ఎల్.సి., మరియు సెకండరీగ్రేడ్ ట్రైనింగ్ పరీక్షలు ప్రవేటుగా కట్టి ఉత్తీర్ణులయ్యారు.

**ఫెడరేషన్ బలోపేతానికి కృషి**

తదుపరి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నారు. ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కమ్యూనిస్టు సంఘమని, అందులో చేరితే ప్రమాదమని ప్రచారం చేయబడింది. ఫెడరేషన్‌కు వ్యతిరేకంగా యూనియన్ ఈ ప్రచారాన్ని సాగించేది. ఆరోజుల్లో ప్రతి సెంటర్ కార్యదర్శి, యూనియన్ కార్యకర్తే. ఫెడరేషన్ కార్యకర్తలను సెంటర్ క్లాసులో మాట్లాడనివ్వ డంగాని, సమావేశాలు జరుపుకోవడానికి పాఠశాల ఇవ్వడంగాని చేసేవారు కాదు. ఈ సందర్భంలో జిల్లాలో చెదురుముదురుగా ఫెడరేషన్ సభ్యులందరిని పోగుచేసి జిల్లా నిర్మాణం చేసారు. రాత్రనక, పగలనక అవస్థలను లెక్కచేయకుండా 3 సం॥ల పాటు కఠోరంగా శ్రమించారు. ప్రతి పాఠశాలకే కాదు, గడగడపకు తిరిగారు. సభ్యులను చేర్పించారు. వాళ్ల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోబాటు సమావేశాలు పెట్టి కార్యకర్తలను కూడగట్టి తూర్పుగోదావరి జిల్లాలో ఫెడరేషన్‌ను ఎదురులేని సంఘంగా నిలబెట్టారు. ఆ దెబ్బతో యూనియన్ నామరూపాల్లో లేకుండా పోయింది.

**చెన్నుపాటి విధానాలకై పోరాటం**

1968 డిసెంబర్ 9వ తేదీన చెన్నుపాటి లక్ష్మయ్యగారు మరణించారు. ఆ తర్వాత 1969లో గుడివాడలో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు చెన్నుపాటి భావాల వారసులకు, వ్యతిరేకులకు పోరాట వేదికగా మారాయి. చెన్నుపాటి భావాల వారసులకు నాదెళ్ళ సీతారామాచారి నాయకత్వం వహించగా, వ్యతిరేకులకు సింగరాజు రామకృష్ణయ్య సారధ్యం వహించారు. ఈ పోరాటంలో చెన్నుపాటి వ్యతిరేకులే విజయం సాధించినా నిరాశ చెందక చెన్నుపాటి అభిమానులు వారి వారి ప్రాంతాలలో పట్టుదలతో కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు వెంకటస్వామిగారు పట్టుదలగా పనిచేసి 1970లో తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

1971-73 మధ్యకాలంలో రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పోరాటాలు అనేకం జరిగాయి. 1971లో జెఏసి ఆధ్వర్యం లో జరిగిన 56 రోజుల సమ్మె సందర్భంగా అమలాపురంలో జరిగిన పికెటింగ్‌లో పాల్గొన్నందుకుగాను ఏవిఎస్ గారిని ఆయన సహచరులను అరెస్టు చేసి 15 రోజుల పాటు పోలీసు నిర్బంధంలో ఉంచారు. 1971 అక్టోబర్‌లో అమలాపురంలో జరిగిన 9వ జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభలు వెయ్యిమందితో అపూర్వంగా జరిగాయి.

1972లో జరిగిన ఫెడరేషన్ రజతోత్సవాల సభల్లో ప్రధాన నాయకత్వ స్థానాల నుండి చెన్నుపాటి వారసులకు ఉద్వాసన పలికారు. అదే సమయంలో జైఆంధ్ర ఉద్యమం ప్రారంభమైంది. 1972 డిసెంబర్ 30-31 తేదీల్లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో సింగరాజు రామకృష్ణయ్య జైఆంధ్ర ఉద్యమానికి అనుకూలంగా తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో చెన్నుపాటి భావజాల వారసులు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేసారు.

**యుటిఎఫ్ ఆవిర్భావం**

తమను, తమ విధానాలను వ్యతిరేకించిన వారందరిని కక్షగట్టి తొలగించడానికి ఫెడరేషన్ నాయకత్వం పూనుకుంది. తూర్పు గోదావరి జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన పి.బి.ముత్తారావు, వెంకటస్వామిగార్లను సంఘం నుండి బహిష్కరించడమే కాక మొత్తం జిల్లా కమిటీని రద్దు చేసింది. నాదెళ్ల సీతారామాచారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. తమకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారందరిని ఒక్కొక్కరుగా తొలగించింది. ఫెడరేషన్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడే వారందరికి వెంకటస్వామి నేతృత్వం వహించారు. చెన్నుపాటి భావాలకు బద్దులైన వారితో 10వేల సభ్యత్వం చేర్పించారు. ఆ సభ్యత్వంతో కలిసి పనిచేయడానికి చేసిన రాజీ ప్రయత్నం, ప్రతిపాదన ఫెడరేషన్ నాయకత్వం తిరస్కరించడంతో 1974 ఆగష్టు 10వ తేదీన ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించింది. ఈ సంఘాన్ని 1974లో కాకినాడలో రిజిష్టర్ చేయించారు. సంఘం ప్రారంభించిన రోజునే ప్రథమ మహాసభ జరపడానికి బాధ్యత తీసుకుని విశేష కృషి చేసి రాజమండ్రిలో 1974 అక్టోబర్ 20,21 తేదీలలో వెయ్యిమందితో యుటిఎఫ్ మొట్టమొదటి మహాసభలు ఘనంగా నిర్వహించారు.

**వాలంటరీ రిటైర్‌మెంట్**

సంఘం ప్రారంభించిన తొలినాళ్లలో అమలాపురంలోని ఎంప్లాయిస్ హోమ్ ప్రధాన కేంద్రంగా పనిచేసారు. 1975 జనవరిలో మైనేని వెంకటరత్నం ప్రధాన సంపాదకులుగా ఐక్య ఉపాధ్యాయ మాసపత్రికను ప్రారంభించడం జరిగింది. సంఘ నిర్మాణం, పత్రిక కార్యాలయం ఒకేచోట ఉండి పనిచేయాలని నిర్ణయం తీసుకోవడంతో విజయవాడలో 1975 డిసెంబర్ 8వ తేదీన రాష్ట్ర కార్యాలయం ప్రారంభించారు. సంఘ నిర్ణయానికనుగుణంగా విజయవాడకు కుటుంబంతో సహా మకాం మార్చారు. ఉద్యమ పనిభారం పెరగడంతో ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయలేనని భావించి పూర్తికాలం పనిచేయడానికి వీలుగా 1978లో వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు.

**నిర్మాణ దక్షుడు**

పటిష్టమైన నిర్మాణం, పదునైన ఉద్యమానికి బాటవేస్తుందని నమ్మిన వ్యక్తి వెంకటస్వామి గారు. రాష్ట్ర, జిల్లా, మండల / పట్టణ స్థాయిలలో యుటిఎఫ్‌ను నిర్మాణం చేయడంలో పలు జాగ్రత్తలు తీసుకునేవారు. నిబంధనావళికి అనుగుణంగా శాఖల నిర్మాణం జరగాలనేవారు. నిర్మాణంలో ఉదారవాదాన్ని అంగీకరించేవారు కారు. సమరశీల పోరాట సంస్థగా యుటిఎఫ్ నిలబడాలంటే నిరంతర శిక్షణ, నిత్య పోరాటం అవసరమని గుర్తెరిగిన ఆయన ఆ రెండు విషయాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారు. నిబద్ధతగల కార్యకర్తలే ఉద్యమ శక్తి అని, అట్టి కార్యకర్తలను తయారు చేసుకోవడంలో నిరంతర శిక్షణా తరగతులు అవసరమని భావించేవారు. అన్ని స్థాయిలలో కార్యకర్తల శిక్షణా తరగతులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడంలో ప్రత్యేక చొరవచూపేవారు. విద్యారంగం, ఉపాధ్యాయ ఉద్యమం, సామాజిక, ఆర్థిక స్థితిగతులు మొ॥ విషయాలు బోధనాంశాలుగా శిక్షణా తరగతులు నిర్వహించేవారు.

ఉపాధ్యాయ సమస్యలపై, విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేయడంలో కార్యకర్తలను ఉత్తేజపరిచేవారు. అవినీతికి వ్యతిరేకంగా నికరంగా పోరాటం చేయడంలో కార్యకర్తలను రాటుదేలినవారుగా తయారు చేసారు.

ఉపాధ్యాయ సేవకు, ఉద్యమం వ్యాప్తికి కార్యాలయాల అవసరాన్ని గుర్తింపు చేసేవారు. విజయవాడలో విశాలమైన రాష్ట్ర కార్యాలయం నిర్మాణంలోను, రాష్ట్ర కార్యాలయాన్ని రాజధాని హైదరాబాద్‌కు మార్చాలనుకున్నప్పుడు అక్కడ మరో కార్యాలయాన్ని నిర్మించడంలోను, కార్యాలయాల నిర్మాణానికి విరాళాలు సేకరించడం లోను వారికృషి సాటిలేనిది. ఉపాధ్యాయులు రిటైర్ అయిన సందర్భంలోను, వారి కుటుంబ సభ్యుల శుభకార్యాల సందర్భంలోను ఉద్యమానికి కానుకలు ఇచ్చే సాంప్రదాయాన్ని నెలకొల్పారు. రాష్ట్ర కేంద్రంతోబాటు జిల్లా కేంద్రాలలో కూడా కార్యాలయాల ఏర్పాటుకు ఆ,యా జిల్లా శాఖలకు సహసహకారాలు అందించేవారు. వారి ప్రోత్సహంతోనే మెజారిటీ జిల్లా శాఖలు సొంత కార్యాలయాల భవనాలు ఏర్పాటు చేసుకున్నాయి. స్వతంత్ర కార్యాచరణతోబాటు మౌలిక సమస్యల పరిష్కారానికి ఐక్యఉద్యమాల అవసరాన్ని వివరించి, ఆ ఉద్యమాలలో యుటిఎఫ్ కార్యాకర్తలు ఆగ్రభాగాన నిలిచేటట్లు ప్రోత్సహించేవారు. తీసుకున్న కోటాకు మించి కార్యకర్తలను సమీకరించడంలో పథకరచన చేసేవారు.

**పట్టుదల, పరిశ్రమల మేలు కలయిక**

ఆశయాలకు అంకితమైన వెంకటస్వామిగారు వాటిని అమలు చేయడంలో పట్టువదలని విక్రమార్కుడని చెప్పవచ్చు. యుటిఎఫ్ ఆశయాలకు అనుగుణంగా నిర్ణయాలు చేయడంలోనూ, అమలు పరచడంలోనూ వారు కనబరచిన పట్టుదల కార్యకర్తలలో నిబద్ధతతను పెంపొందించింది. చేసిన నిర్ణయాలను అమలు పరచడంలో వారి పరిశ్రమ కార్యకర్తలకు ఉత్తేజాన్నిచ్చింది. నిర్ణయాలు అమలు జరపడంలో తాను శ్రమించడమేకాక వివిధ స్థాయిలలోని నాయకులు, కార్యకర్తలు అందుకు అనుగుణంగా పనిచేసేటట్లు ఉద్బోధించేవారు. ఉత్సాహపరిచేవారు. ఎవరైనా ఆలసత్వాన్ని కనబరిస్తే నిర్మొహమాటంగా ఎత్తిచూపేవారు. అట్టివారిలో అంకిత భావం, పట్టుదల పెంచేదానికి తనదైన శైలిలో, చొరవతో నిరంతర కృషి కొనసాగించే వారు. "అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ"లను ఆచరించినవారే నిజమైన యుటిఎఫ్ కార్యకర్తలుగా ఎదుగుతారని నిక్కచ్చిగా చెప్పేవారు.

**ఉద్యమ వాణిగా "ఐక్యఉపాధ్యాయ"**

ఐక్యఉపాధ్యాయ పత్రికను ఉద్యమ వాణిగా తీర్చిదిద్దడంలో మైనేని వెంకట రత్నంగారితో బాటు వెంకటస్వామి గారు కూడా విశేష కృషి చేసారు. యుటిఎఫ్ స్పందన తెలుపుతూ సమయోచిత

సంపాదకీయాలు వ్రాయడం, కార్టూన్లు వేయించడం విభిన్న విషయాలను వివిధ శీర్షికలుగా ప్రచురించడంలో ప్రత్యేక శ్రద్ధచూపేవారు. స్పెషల్ క్యాంపెయిన్, జనరల్ క్యాంపెయిన్ పేరుతో పత్రిక చందాదారులను చేర్పించేందుకు, అత్యధిక సర్క్యులేషన్ కలిగిన పత్రికగా ఐక్యఉపాధ్యాయను తీర్చిదిద్దడంలో ప్రచురణకర్తగా, ప్రధాన సంపాదకునిగా వెంకటస్వామిగారి కృషి సాటిలేనిది.

1976 మొదలుకుని చనిపోయేవరకు ఐక్యఉపాధ్యాయలో వందలాది మినీ కథలు రచించారు. ఇవి పాఠకులకు విషయాన్ని మనసుకు హత్తుకునేలా ఉండేవి. పత్రికలో 'విజ్ఞానవీధి' శీర్షిక పేరుతో అనేక విజ్ఞాన విషయాలను రెగ్యులర్‌గా ప్రచురించే వారు.

**ప్రచురణల విభాగం ఏర్పాటు**

అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ లక్ష్యాలుగా పనిచేసే యుటియఫ్‌కు ఒక అకడమిక్ విభాగం వుండాలని ఏర్పాటు చేసారు. వీరి సహకారంతో ఉపాధ్యా యులకు నిత్యం రిఫరెన్స్‌కు, ఎక్కడికైనా తీసుకువెళ్లేందుకు ఉపయోగపడేలా ప్రత్యేకంగా 1981లో యుటియఫ్ డైరీ ప్రారంభించారు. అది ఉపాధ్యాయులకు కరదీపికగా మంచి ఆదరణ పొందడమే కాకుండా ఒక కొత్త ఒరవడిగా మారింది. నేడు ప్రతి సంఘం డైరీలు వేసుకునే స్థితికి దారి తీసింది.

అంతేగాదు, ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఎక్కడా లభించని జిఓలను సైతం సేకరించి జిఓల సంపుటాలను 'అధ్యాపకదర్శిని' పేరుతో ప్రచురించే ఏర్పాటు చేసారు. ఆ పుస్తకాలు ఈనాడు అనేక ప్రభుత్వ కార్యాలయాలతో బాటు కోర్టులలో కూడా ప్రమాణిక గ్రంథాలుగా ఉపయోగపడడం గర్వకారణం.

కేవలం ఉపాధ్యాయులకే గాక విద్యార్థులకు సేవ చేసే ఉద్దేశంతో 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే పద్ధతులలో విజయవాడ పట్టణశాఖ కార్యకర్తల సహకారంతో 1994లో టెస్ట్ పేపర్లు ప్రింట్ చేయడం ప్రారంభించారు. నాటి నుండి క్రమం తప్పకుండా 10వ తరగతి టెస్ట్ పేపర్లు తయారు చేయడం వాటిని విద్యార్థులకు చౌకగా అందించడం జరుగుతున్నది. ఈ సంవత్సరం 2024లో దాదాపు 1.25 లక్షల పుస్తకాలు ప్రచురించడం గమనార్హం. 7వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించే టప్పుడు వారికి కూడా ఉపయోగపడే విధంగా టెస్ట్ పేపర్లు, ప్రాథమిక విద్యార్థులకు వర్క్‌బుక్‌లా ఉపయోగపడే విధంగా 'మూల్యాంకన దర్శినీ'లు తయారు చేయించారు.

ఇవేకాకుండా ఉపాధ్యాయులు ఆఫీస్‌లకు, ప్రయాణాలలో వెళ్లేటప్పుడు ఉప యోగపడేలా పలురకాల బ్యాగ్‌లు, ఫైల్స్, పర్సులు తయారు చేయించి సరసమైన ధరలకు అందించే ఏర్పాటు చేసారు. రాష్ట్రస్థాయిలో వీటన్నిటికి ప్రచురణ విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి దాని ద్వారా ఉపాధ్యాయులకు అందిస్తూ యుటియఫ్‌కు ఒక మంచి ప్రచార విభాగంగా తీర్చిదిద్దారు.

**మంచి వక్త, రచయిత**

రాష్ట్ర, జిల్లా ప్రాంతీయ స్థాయిలలో జరిగే యుటియఫ్ కార్యవర్గాలు, కౌన్సిళ్లు, విద్యా సదస్సులలో వెంకటస్వామిగారి ప్రసంగం ఉపాధ్యాయులను, కార్యకర్తలను అమితంగా ఆకట్టుకునేది. ఉత్తేజాన్నిచ్చేది. కార్యోన్ముఖులను చేసేది. ఆయనకు తెలుగు భాషపై మంచి పట్టు ఉండేది. అది ఉపాధ్యాయేతరులు కూడా ఆయన ఉపన్యాసాన్ని ఆశక్తిగా వినేటట్లు చేసేది. వెంకటస్వామిగారు మాట్లాడుతున్నారంటే ఎక్కడిపనులు అక్కడే వదిలివేసి కార్యకర్తలు ఆయన ప్రసంగం వినడానికి పరిగెత్తుకొచ్చే వారంటే అతిశయోక్తి కాదు.

ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేకమైన ప్రభుత్వ ధోరణిని విమర్శించడంలోనూ, యుటియఫ్‌పై అక్కసుతో ఎవరైనా విమర్శ చేస్తే దానిని తిప్పికొట్టడంలోనూ, కార్యకర్తలకు సామాజిక దృక్పథాన్ని ఉద్బోధించడంలోను వారి ప్రసంగ ధోరణి ఆకర్షణీయంగా వుండేది. ఆయనలాగే ఆయన చేతి కలంకూడా చాలా పదునైనది. వ్రాయడం ప్రారంభిస్తే ఏ విషయంపైనైనా సాధికారికంగా, సవివరంగా వ్రాసేవారు.

**మృదుభాషి**

వెంకటస్వామిగారు కార్యకర్తలను ఎంతో అప్యాయంగా పలకరించేవారు. ఎంత చిన్న కార్యకర్త అయినా గౌరవించి, మృదువుగా మాట్లాడేవారు. వ్యక్తిగత, కుటుంబ ఇబ్బందులు తెలుసుకుని తగిన సలహాలు ఇస్తూ ఉండేవారు. అందుచేతనే ఆయన కార్యకర్తలందరికి అప్తుడయ్యారు. సన్నిహితులు ఆయనను ముద్దుగా ఏవిఎస్ అని పిలిచేవారు.

**ఆదర్శ జీవనం**

ఏవిఎస్‌గారి జీవన విధానం ఎందరికో ఆదర్శకంగా ఉండేది. రోజువారి కార్యక్రమాలు కూడా ప్రణాళిక బద్ధంగా ఉండేవి. పెందలకడనే నిద్ర లేవడం, పూల మొక్కలు, కూరగాయ మొక్కలను సంరక్షించడం వారి నిత్యకృత్యం. పండిన కూర గాయాలను అమ్మడం ద్వారా వచ్చిన సొమ్మును ఎప్పటికప్పుడు సంఘానికి జమ చేసేవారు. విజయవాడ కార్యాలయంలో సమావేశాలు జరిగేటప్పుడు వారి సతీమణి దగ్గరుండి వంటలు చేయించి ఆరోగ్యకరమైన, రుచికరమైన భోజనం వడ్డించేవారు. ఆహార నియామాలు కూడా ఖచ్చితంగా పాటించేవారు. తానెప్పుడు శుభ్రంగా ఉండ దంతోబాటు కార్యాలయాన్ని, పరిసారాలను పరిశుభ్రంగా ఉంచడంలో తగు జాగ్రత్తలు తీసుకునేవారు.

ఉదయం 8 గంటలకే కార్యాలయానికి హాజరై హాజరు పట్టిలో సంతకం చేసి ఆ రోజు పనికి ఉపక్రమించేవారు. సంఘం సొమ్మును పొదుపుగా, అచితూచి ఖర్చు చేసేవారు. ఆఫీస్ అకౌంట్స్, నిధులు నిర్వహించడంలో నియామబద్ధంగా వ్యవహరించే వారు. ప్రతి మూడేళ్ళకొకసారి మహాసభలు నిర్వహించడమేకాక మహాసభలు జరిగిన నెల రోజుల్లోగా జమా ఖర్చులు ఆడిట్ చేయించి ఆమోదం పొందేవారు.

పూర్తికాలం పనిచేస్తేనే ఉద్యమ నిర్మాణం సజావుగా సాగుతుందని భావించి 1974లోనే వాలంటీర్ రిటైర్‌మెంట్ తీసుకున్న త్యాగధనుడాయన. వారి ఆ త్యాగమే అనేకమంది కార్యకర్తలు జీతం, సెలవులు వదులుకుని ఉద్యమంలో పని చేయడానికి ఆదర్శమైనది.

**కలకాలం గుర్తుండేలా యుటియఫ్ రజతోత్సవాలు**

1974లో ప్రారంభమైన యుటియఫ్ 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో సంఘ రజతోత్సవాలు ఘనంగా నిర్వహింపజేసారు. మహాసభలకు హాజరైనవారందరికి సౌకర్యాలు కల్పించడంతోబాటు మహాసభ జరిగిన అన్ని రోజులు షడ్రసోపేతమైన భోజనాలు పెట్టేందుకు 'పచ్చటి ఆకులో వెచ్చటి భోజనం' పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఉపాధ్యాయులకు తూర్పుగోదావరి జిల్లా అతిథ్యం రుచిచూపించాలని అందుకు తగ్గట్టుగా విరాళాలు ఇవ్వాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఏవిఎస్ పిలుపునందుకున్న అనేకమంది కార్యకర్తలు, ఉపాధ్యాయులు తమ నెల జీతాలు మహాసభల జయప్రదానికి విరాళంగా ఇచ్చారు. 38 లక్షల రూపాయాల విరాళాలు పోగుపడ్డాయి. ఘనంగా నాలుగు రోజులపాటు మహాసభలు నిర్వహించడమే కాకుండా నెల రోజుల్లోగా జమా ఖర్చులు రాష్ట్ర కార్యవర్గం ముందుంచి ఆమోదం పొందడం విశేషం. సుమారు 25 సం॥ల క్రిందట జరిగిన రజతోత్సవ మహాసభలను ఇప్పటికీ తలచుకునేలా నిర్వహించడంలో ఏవిఎస్ పాత్ర అసామాన్యం.

వీరికి 1998లో పాక్షికంగా పక్షవాతం వచ్చింది. దానినుండి పూర్తిగా కోలుకోలేకపోయారు. అయినా ఆనారోగ్యాన్ని లెక్కచేయకుండా సంఘ రజతోత్సవాలకు నిర్విరామంగా కృషి చేసారు. 25 సం॥ల పాటు ఆవిచ్ఛిన్నంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఉద్యమాన్ని నిర్మించి నడిపించిన ఏవిఎస్ 2000 జనవరిలో జరిగిన రజతోత్సవ మహాసభలలో స్వచ్ఛందంగా ప్రధానకార్యదర్శి బాధ్యతను తర్వాత తరానికి అప్పగించారు.

ఆ తర్వాత ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకునిగా బాధ్యతలు చేపట్టారు. 2001 జనవరి పత్రికను తన చేతులమీదుగానే పూర్తిచేసి స్వస్థలం అమలాపురం వెళ్లి కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలనుకున్నారు. డిసెంబర్ 27,28,29 తేదీలలో రాత్రింబగళ్లు పత్రిక పని పూర్తి చేసారు. దాంతో ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. తలలో ప్రవేశించిన ఫంగస్ వ్యాధిని గుర్తించలేకపోయారు. జనవరి 1వ తేదీన అమలాపురం వెళ్లేందుకు బయలుదేరి దారిమధ్యలో విజయవాడలో ఆగి చికిత్స కోసం నాగార్జున ఆసుపత్రిలో చేరారు. కాని కోలుకోలేకపోయారు. సుమారు 10 రోజుల తర్వాత వారిని నిమ్స్ హైదరాబాద్‌కు తరలించి అత్యుత్తమైన చికిత్స అందించే ఏర్పాటు చేసారు. రెండుసార్లు ఆపరేషన్లు జరిగినా కోలుకోలేదు. కుటుంబ సభ్యులు, కార్యకర్తలు వీరిని బ్రతికించుకోవాలని ఎంతగానో ప్రయత్నించారు. తూర్పుగోదావరి జిల్లా నుండి కచ్చా జార్జివిక్టర్, కంచపు సత్తిరాజు, కె.అప్పారావు, తొలేటి సూర్యనారాయణ వంతులు వారీగా ఆయనకు సేవలందించారు. కాని, అందరినీ నిరాశలో ముంచి 2001 మార్చి 21వ తేదీ రాత్రి 11.35 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. వీరి మరణవార్త విని రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు శోకతృప్తులు అయ్యారు. 23వ తేదీన హైదరాబాద్‌లో ఏవిఎస్ అంత్యక్రియలు జరిగాయి.

యుటియఫ్ ఆవిర్భావానికి కృషి చేయడమే కాక, సంఘ ఆవిర్భావం నుండి చెన్నుపాటి ఆశయాలకు అనుగుణంగా ఒక క్రమపద్ధతిలో సంఘాన్ని నిలపడంలో మహోజ్వలమైన కృషి సల్పిన ఏవిఎస్ ధన్యజీవి.

# గణిత భాష

– పి.వి. శైలజ, జి.ప.ఉ.పాఠశాల, వెలగలేరు.

1. సాధన జేసిన గణితము
   సాధింతువు చిక్కులెల్ల జగతిని నీవున్
   బాధయు భయమును వీడుచు
   వేద గణితమునెరిగి కడు వెలుగొందుము రా!

2. గణితము చిక్కులు దీర్చును
   గణితము నిత్యమవసరము గణములకెల్లన్
   గణితపు గమ్మత్తులెరుగ
   గణితాధ్యయనమును జేసి గణ్యులు గారే!

3. లెక్కలు నేర్చిన బాగుగ
   పెంపగు లాభమ్ములుండు పృథ్విని బాలా!
   మక్కువ తోడను గణితము
   నెక్కువ నేర్చిన జనులకు నేర్పడు మేలున్.

4. తెలివిని పెంచును గణితము
   తలయెత్తుకొనంగ జేయు ధరణీతలమున్
   ఇలనా రామానుజుడే
   వెలుగొందె గణితమునందు విజ్ఞత తోడన్.

5. లెక్కలు నేర్చిన పిల్లలు
   చక్కని మార్గము దొరుకును జగతిని బ్రతుకన్
   చిక్కు సమస్యలనెల్లను
   లెక్కల సాధనయె తీర్చు లీలయు గాదే!

6. నిత్యము జేసెడి కర్మల
   సత్యముజూపును గణితము జగతిని బాలా!
   నిత్యము సాధన జేసిన
   ముత్యము వోలె బ్రతుకుదురు పుడమిని ప్రజలున్!




వి.బాలసుబ్రహ్మణ్యం

# ఏవిఎస్ సార్మకోపన్యాసం

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి ఏవిఎస్ 23వ వర్థంతి సందర్భంగా "విద్యారంగం-లౌకిక భావజాలం" అనే అంశంపై పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడ్ వి.బాలసుబ్రహ్మణ్యం స్మారకోపన్యాసం చేసారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ "యుటియఫ్ సంఘం ఇతర సంఘాలవలె కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే పోరాటం చేసే సంఘం కాదు. ఈ సమాజం పట్ల విస్తృతమైన అవగాహన, ప్రపంచం పట్ల ఒక దృక్పథం, ఒక గొప్ప మానవీయ జన సమూహం రావాలి... వస్తుంది... అనే సైద్ధాంతిక స్పష్టత కలిగిన సంఘం. ఒక గొప్ప సమాజం ఆవిష్కృతం కావడానికి ఏమి చేయాలి. అలాంటి మానవీయ సమాజం ఏర్పడాలంటే మన విద్యారంగం ఒక వెహికల్‌గా ఉపయోగపడాలి. ఈ విద్యారంగం ఎలా ఉండాలో దానికోసం పోరాడాలి అనే ఆలోచన చేసే సంఘం.

పాత రాచరిక వ్యవస్థలో సమానత్వం అనే భావన లేదు. పారిశ్రామిక యుగం ముగిసిన తర్వాత ఏర్పడిన ఆధునిక యుగ లక్షణాల్లో, ప్రజలందరూ సమానమే అనే భావన వచ్చింది. అందరికీ చదువు, సమానంగా జీవించే హక్కు, ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు వచ్చాయి. అయితే పారిశ్రామికీకరణ వచ్చిన తర్వాత, ఉత్పత్తి పెరిగినప్పటికీ, మానవ సంబంధాలు మాత్రం నశించిపోయాయి.

శాస్త్రీయ పరిశోధనలు, డార్విన్ పరిణామక్రమ సిద్ధాంతం ప్రచరింప బడిన తర్వాత ప్రజలలో మూఢవిశ్వాసాలు తగ్గి, భౌతికవాద దృక్పథం వచ్చింది. ఈ పరిశోధనలను శాస్త్రీయ విజ్ఞానాన్ని అందుకో గలిగిన దేశాలు అభివృద్ధి చెందాయి. అక్కడ మతమౌఢ్యం తగ్గింది. ఉదాహరణకు బ్రిటన్‌లో 34% "నాన్ రెలిజియస్" ప్రజలు (ఏ మతాన్ని అనుసరించని వారు) వున్నారని ఇటీవల ఒక సర్వే చెప్పింది. అలాగే అభివృద్ధి చెందిన, సెక్యులర్ దేశాలలో ఏ మతాన్ని అనుసరించని వారు గణనీయంగానే ఉన్నారు. వెనుకబడిన దేశాలలో మత ప్రభావం ఎక్కువగా వుంది. దీనికి కారణం విద్య.

విద్య అనేది మానవ వనరుల అభివృద్ధిలో భాగమే అని అమర్త్యసేన్ చెప్పాడు. పిల్లలందరికీ సమానమైన విద్య నైపుణ్యాలు అందాలని ఫాలో ఫెయిరీ చెప్పాడు.విద్యారంగం భావజాలానికి సంబంధించిన అంశం. పిల్లలకు ఏమి చెబుతున్నాం? ఏమి ఆలోచించేలా చేస్తున్నాం? వారు ప్రపంచం గురించి ఏమని ఆలోచిస్తున్నారు?

18వ శతాబ్దం చివరి వరకు విద్యను చర్చి వంటి మత సంస్థలే అందించాయి. బ్రిటన్ దేశం మొదటిగా విద్యను ఆంగ్లికన్ చర్చి నుండి విడదీసి ప్రభుత్వమే బాధ్యత తీసుకుంది. ఆధునిక విలువలతో విద్య ఉండాలంటే విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాలి. కామన్ స్కూల్ విధానం ఉండాలి. విద్యపై మత ప్రభావం ఉండకూడదు అని అభివృద్ధి చెందిన దేశాలు నిర్ణయించుకున్నాయి. కామన్ స్కూల్ పెట్టాయి... విద్యను ప్రోత్సహించాయి. 1995 నాటికి ఒక సర్వే ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలలో ప్రవేట్ స్కూల్స్‌లో 14%మంది మాత్రమే చదువు తుండగా మన దేశంలో 46% ఉండడం గమనార్హం.

భారతదేశ రాజ్యాంగంలో లౌకిక స్వభావం ఉంది. అది విద్యలో కూడా ఉండాలి. మత విశ్వాసాలకు, భావాలకు దూరంగా ఉండే ఆధునిక విద్య కోసం పాటుపడిన మొదటి వ్యక్తి జ్యోతిరావు పూలే, "సార్వత్రిక విద్య" అనే భావనను ప్రవేశపెట్టిన వ్యక్తి గోపాలకృష్ణ గోఖలే, తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి, రచయిత టాల్‌స్టాయ్, సంఘ సంస్కర్తలు రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, మహాత్మా గాంధీ మొదలైన వారు మత ప్రమేయం లేని లౌకిక విద్య కావాలి అని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జవహర్ లాల్ నెహ్రూ శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రోత్సహించాడు.

అంబేద్కర్ దళితులు, మైనారిటీలు మొదలైన అందరికీ విద్య అందాలని పోరాటం చేశాడు. మహాత్మాగాంధీ హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేశాడు. దేశంలో మత కలహాలు జరుగుతున్న సమయం లోనే, గాంధీజీ హిందువులు ముస్లింలు అందరినీ కలిపి సమావేశాన్ని ఏర్పాటు చేస్తే ఐదు లక్షల మంది హాజరయ్యారు. అంత గొప్ప పరమత సహనం భారత దేశ ప్రజల మనసుల్లో ఉంది. అటువంటి గాంధీ వ్యక్తిత్వాన్ని హత్య చేసే ప్రయత్నం నేటి మతోన్మాద సంస్థలు చేస్తున్నాయి.

ఈ దేశంలో ప్రారంభమైన బౌద్ధ మతం ప్రపంచమంతా వ్యాపించింది. ఇది మన దేశ గొప్పతనం. దేశంలో ఉన్న వైదిక కర్మకాండ, వర్ణ వివక్షలను ప్రశ్నిస్తూ, మానవులంతా సమానమే అని, మహిళలకు సమాజంలో సమానమైన హక్కులు ఉండాలని, అహింసను ప్రబోధించిన గౌతమ బుద్ధుడిని ఈనాడు మతోన్మాద సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. విశ్వకవి రవీంద్ర ఠాగూర్, తన 'గీతాంజలి'లో దేవుడు శ్రమజీవిలోనే ఉన్నాడని వ్రాశాడు. అతనిని ఈ మత సంస్థ విశ్వకవిగా గుర్తించదు.

200 సంవత్సరాల పాటు దేశాన్ని దోచుకొని కరువు కాటకాలతో ప్రజలు చనిపోవడానికి కారణమైన బ్రిటిష్ ప్రభుత్వాన్ని మాత్రం ఈ మత సంస్థ విమర్శించదు. చారిత్రక పౌరాణిక గాథలను పరిశీలిస్తే భరతునికి జన్మనిచ్చిన శకుంతల, విశ్వామిత్రుడు మేనకల సంతానం

(తరువాయి 16వ పేజీ)

# ఫిన్‌లాండ్ సంతోషం 'అందరికీ ఒక సందేశం'




"యుఎన్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సొల్యూషన్స్ నెట్ వర్క్" ప్రతీ సంవత్సరం వివిధ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని " సంతోష సూచీ ( హ్యాపీనెస్ ఇండెక్స్)" ప్రకటిస్తుంది. ఆ విధంగా ఈ సంవత్సరం ప్రకటించిన సంతోష సూచీలో వరుసగా ఏడో సారి" ఫిన్లాండ్ " దేశం మొదటి స్థానంలో నిలవడంతో, యావత్ ప్రపంచం ఆ దేశ రహస్యాలు తెలుసుకునే పనిలో పడ్డాయి.. మనం కూడా పరిశీలన చేద్దాం.. మనదేశం 126వ స్థానంలో ఉండటానికి కారణాలు కూడా అవగాహన చేసుకోనుట అత్యంత అవశ్యం.

ఫిన్లాండ్ సమాజంలో ప్రజల మధ్య సహకారం, కష్టపడే తత్వం, నిజాయితీ ఆ దేశాన్ని వరుసగా ఏడో సారి సంతోషంలో మొదటి స్థానంలో నిలబెట్టాయి. ముఖ్యంగా ఆ దేశ ప్రభుత్వం ప్రజల విద్య, వైద్యం, సంక్షేమం, నిరుద్యోగులకు బెనిఫిట్స్ కల్పించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ఉద్యోగ అవకాశాలు, భద్రత ఉంది. పోలీస్, ఇంటర్నెట్ సేఫ్టీలో ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉంది. పత్రికా స్వేచ్ఛ ఉంది. రాజకీయ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు పూర్తి నమ్మకం ఉంది. "క్లీన్ టెక్నాలజీ" ఉపయోగించడంలో ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉంది. లింగ సమానత్వంలో గత శతాబ్దం కాలం నుంచీ ముందంజలో ఉంది. 1906లోనే అక్కడ మహిళలకు ఓటు హక్కు ఇచ్చారు. అక్కడ పార్లమెంట్ లో (ఎడుస్కుంట లింక్స్ డాగెన్‌లో). మహిళా ప్రాతినిధ్యంలో కూడా ప్రపంచంతో మూడోవ స్థానంలో ఉంది. అవినీతి జీరో... క్రైం రేట్ దాదాపు జీరోనే.



ఐ.ప్రసాదరావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

ముఖ్యంగా ఫిన్లాండ్ సంతోష సూచీలో, మానవ అభివృద్ధి సూచికలో ఇలా పలు అంతర్జాతీయ సూచికల్లో ముందంజలో ఉండటానికి ప్రధాన కారణం ఆ దేశం యొక్క విద్యా వ్యవస్థ. ప్రోగ్రాం ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ ఎస్సెస్మెంట్ టెస్ట్ (పి.ఐ.యస్.ఏ)లో ఫిన్లాండ్ విద్యార్థులు ప్రపంచంలోనే ముందంజలో ఉన్నారు. ఫిన్లాండ్‌లో చదువు అందరికీ ఉచితం. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సాగుతోంది. అన్ని వసతులు టెక్స్ట్ బుక్స్, బ్యాగ్‌లు, పెన్, పెన్సిల్ ఉచితం. 1970లోనే విద్యా వ్యవస్థలో పెను మార్పులు చేసారు. ధనికులు, పేదలకు ఒకే స్కూల్ ఒకే చదువు. ఎవరి నుంచి ఫీజులు వసూలు చేయరాదు. డే కేర్ చదువు నుంచి డిగ్రీ వరకూ ఉచితమే. చిన్న కార్మికుడు పిల్లలు నుంచి దేశాధ్యక్షుడు పిల్లలు వరకూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలి.ఏడు సంవత్సరాలు నిండిన తరువాతే పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ చేస్తారు. అప్పటి వరకు డే సెంటర్లో ఉంచుతూ కమ్యునికేషన్ స్కిల్స్, దయ, జాలి, హెల్పింగ్ నేచర్, సామాజిక స్పృహ వంటివి నేర్పుతారు. చిన్న పిల్లలకు పరీక్షలు పెట్టరు. తల్లిదండ్రులతో ఎక్కువగా గడుపుతారు. "హోం వర్క్" ఉండదు. ఇక 1990 నుంచి విద్యార్థులు మధ్య తేడా చూపే వివిధ రకాల పరీక్షలు లేకుండా చేసారు. మార్కులు వేసే పద్ధతికి స్వస్తి చెప్పారు. అంటే దాదాపు అందరికీ ప్రమాణాలతో కూడిన విద్య అందిస్తారు అని గ్రహించాలి. విద్యార్థుల టేలెంట్‌ను ఉపాధ్యాయులు గుర్తించి, తగు విధంగా ప్రోత్సాహించాలి. ఉపాధ్యాయులకు ఎక్కువ విలువ ప్రాధాన్యత ఉన్నది. ఇక్కడ డాక్టర్లు తరువాత టీచర్స్‌కే ఎక్కువ విలువ. గొప్ప ఉద్యోగిగా గుర్తిస్తారు. యూనివర్సిటీల్లో చదివేటప్పుడే టీచింగ్ స్కిల్స్ నేర్చుకుంటారు. యస్.జి.టి కావాలంటే మాస్టార్ డిగ్రీ కలిగి ఉండాలి. స్కూల్ అసిస్టెంట్ కావాలంటే పి.హెచ్.డి చేయాలి. తక్కువ పనిగంటలు. ఎక్కువ సెలవులు ఇస్తారు. సంవత్సరంలో కేవలం 180 రోజులు పనిదినాలు మాత్రమే ( మన దేశంలో దాదాపు 240 రోజులు, 1700 గంటలు చెప్పే పరిస్థితి. ఉపా ధ్యాయులపై ఒత్తిడి. విలువ, ప్రాధాన్యత తక్కువ. జీతాలు అంతంత మాత్రమే).

ఫిన్లాండ్ పరిశుభ్రత (ప్యూర్ ఇండెక్స్) విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. నీళ్ళు నుంచి చెత్త వరకూ రీ– సైక్లింగ్ చేస్తారు. దాదాపు సంవత్సరం అంతా చలిగా ఉంటుంది. ఎక్కువ ఆయుస్సు కలిగి జీవిస్తారు. మగవారి సగటు ఆయుర్దాయం 82 ఏళ్లు కాగా, మహిళలు ఆయురార్థం 84 ఏళ్ళుగా ఉన్నది. వైద్య సౌకర్యాలు చాలా మెరుగ్గా, అందరికీ అందుబాటులో ఉంటాయి. దొంగతనాలు తక్కువ. ఏ వస్తువు పోగొట్టుకున్నా ఎవరూ దిగులు చెందరు. దీనికి ప్రధాన కారణం ఏదో ఒక సమయంలో వారి వస్తువులు వారికి చేరతాయి. అనగా నిజాయితీగా దొరికిన వస్తువులు సంబంధించిన వ్యక్తులకు చేరవేస్తారు.

ప్రభుత్వ ఉత్తర్వులు తూ.చ తప్పకుండా పాటిస్తారు. ఏదైనా తప్పు చేస్తే వేసే చలానా (జరిమానా) వారి ఆదాయం ఆధారంగా వేస్తారు. ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు బాగుంటాయి. నిరుద్యోగ భృతి ఇస్తారు. ఉద్యోగం లేదు అనే బెంగ దాదాపు ఉండదు. మొదటి స్థానంలో నిలవడానికి ఫిన్లాండ్ కూడా చాలా సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని సాధిస్తుందని తేలింది. అయితే ఫిన్లాండ్ లో పనిచేసే ప్రజలు తగ్గుముఖం పడుతున్నారు. అందుచేతనే వలసలు వచ్చే వారిని, చదువుకునే వారిని ప్రోత్సహించడం జరుగుతుంది. "ఫిన్లాండ్‌లో ఫ్యూచర్‌ని క్రియేట్ చేసుకోండి" అని ప్రపంచ ప్రజలకు ఆహ్వానం పలుకుతుంది...ఈ విధంగా ఫిన్లాండ్ చిన్న తనం నుంచి పిల్లలను ఆదర్శంగా తీర్చిదిద్దుతూ, పెద్దైన తరువాత కూడా దేశాభివృద్ధికి తోర్పడేటట్లు చేయడం వల్లే ప్రపంచ వ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సూచికల్లో ముందంజలో ఉంటుంది. కావున మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్య రంగాలను ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకుని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుట ద్వారా కనీసం 2047 నాటికి (దేశ సెంటినరీ సెలబ్రేషన్స్ నాటికైనా) టాప్‌టెన్ దేశాల జాబితాలో ఉండేలా చూస్తాయని ఆశిద్దాం.

# జీఓల జిమ్మిక్కు

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాల పట్ల తీవ్ర అలసత్వం ప్రదర్శించిన రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ, ఎన్నికల నియమావళి మరికొద్ది గంటల్లో అమలులోకి వస్తుందనగా హడావిడిగా కొన్ని ఉత్తర్వులు విడుదల చేసింది. ఆ ఉత్తర్వులను సమగ్రంగా పరిశీలిస్తే వాటిలో ఉన్న డొల్లతనం అర్థమవుతుంది. వాటిని పరిశీలిద్దాం.

**చైల్డ్‌కేర్ లీవు (శిశు సంరక్షణ సెలవు) :**

మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిల్లల సంరక్షణ నిమిత్తం 60 రోజులు శిశు సంరక్షణ సెలవు మంజూరు చేస్తూ జిఓ ఎంఎస్ నం.132 ఆర్థిక; తేదీ.06.07.2016 విడుదల చేయడం జరిగింది. ఈ ఉత్తర్వుల ప్రకారం పిల్లలకు సహాయకారిగా ఉండటం కోసం తల్లి ఈ సెలవును వినియోగించుకోవచ్చు. పిల్లలకు 18 సం॥ల వయస్సు వరకు (దివ్యాంగులైతే 22 సం॥ల వరకు) కనీసం 3 విడతలుగా ఈ సెలవును వినియోగించుకోవచ్చు.

తదుపరి 2022 వేతన స్కేళ్ళలో ఈ సెలవును 180 రోజులకు పెంపుదల చేస్తూ జిఓ ఎంఎస్ నం.33 ఆర్థిక; తేదీ. 08.03.2022 విడుదల చేయడం జరిగింది. ఈ ఉత్తర్వుల ప్రకారం శిశుసంరక్షణ సెలవును ఒంటరి పురుష ఉద్యోగులకు (అవివాహితులు) భార్య చనిపోయినవారు, విడాకులు పొందిన వారు) కూడా వినియోగించుకోవచ్చని పేర్కొనటం జరిగింది. అయితే పిల్లల వయస్సు తదితర నిబంధనలు మొదట పేర్కొన్న జిఓ ప్రకారమే వర్తిస్తాయని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

తదుపరి ఈ సెలవును గరిష్టంగా పది విడతలలో వాడుకోవచ్చని జిఓ ఎంఎస్ నం.199 ఆర్థిక; తేదీ.19.10.2022 ద్వారా పేర్కొనడం జరిగింది.

ఈ క్రమంలో 18 సం॥ల వయస్సు నిండి తల్లిదండ్రుల మీదే ఆధారపడిన పిల్లలకు కూడా ఈ సౌకర్యం వర్తింపజేయాలని, అందుకొరకు గరిష్ట వయోపరిమితిని తొలగించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఎన్నికల నియమావళి అమలులోకి రావడానికి కొన్ని గంటల ముందు ప్రభుత్వం హడావిడిగా జిఓ ఎంఎస్ నం.36 జిఏడి; తేదీ.16.03.2024 విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను సమగ్రంగా పరిశీలిస్తే పై విజ్ఞప్తి పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించిందో అర్థమవుతుంది. ఈ ఉత్తర్వులలో గరిష్ట వయోపరిమితిని తొలగిస్తున్నామని పేర్కొంటూనే To take care of the "Minor Child" అనే పదాన్ని ఉపయోగించడం ద్వారా జిఓ సౌలభ్యం పూర్తిగా నీరుగారిపోయింది. గత జిఓలకి ఈ జిఓకి ఏ మాత్రం తేడా లేకుండాపోయింది. ఉద్యోగ సంఘాల కోరిక మేరకు ఇస్తున్నామని చెప్పిన ఉత్తర్వులు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయాయి. జిఓ నంబరు మారింది అంతే. అందుకే కొత్తసీసాలో పాతసరకు అనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి.

**కరువు భత్యం (డిఏ) :**

ఎన్నికల నిబంధనావళి అమలులోకి వస్తున్న కొద్ది గంటల ముందు విడుదల చేసిన జిఓలలో రెండు డిఏలు యిస్తూ ప్రభుత్వం ఇచ్చిన రెండు జిఓలు కూడా ఉన్నాయి. 01.01.2023 నుండి 30.03%కి డిఏ పెంపుదల చేస్తూ జిఓ ఎంఎస్ నం.28 ఆర్థిక; తేదీ.15.03.2024; 01.07.2023 నుండి 33.67%కి పెంపుదల చేస్తూ జిఓ ఎంఎస్ నం.30 ఆర్థిక; తేదీ.15.03.2024 ఇవ్వడం జరిగింది. ఈ జిఓలలో జిమ్మిక్కును కూడా పరిశీలిద్దాం.

ఈ 5 సం॥ల కాలంలో కరువు భత్యం బకాయిలకు కూడా కరువు వచ్చిన వైనం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరికీ అనుభవమే. పిఆర్‌సికి ముందు ఇవ్వాల్సిన డిఏలన్నీ పిఆర్‌సిలో కలిపేసిన రాష్ట్ర ప్రభుత్వ కుటిల వైఖరి ఉద్యోగులు ఇంకా మర్చిపోలేదు.

పిఆర్‌సి అనంతరం రావలసిన 4 డిఏల పరిస్థితి, వాటి ఉత్తర్వులను ఒకసారి పరిశీలిద్దాం...

01.01.2022 నుండి రావలసిన డిఏ 22.75% మంజూరు చేస్తూ జిఓ ఎంఎస్ నం.66 ఆర్థిక; తేదీ.01.05.2023 ద్వారా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ జిఓ ప్రకారం ఆర్థిక లాభం జూలై 2023 నుండి ఇస్తూ 01.01.2022 నుండి 30.06.2023 వరకు



టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

రావలసిన 18 నెలల బకాయిలు 2023 సెప్టెంబర్, డిసెంబర్, 2024 జనవరి నెలలో మూడు విడతలుగా పిఎఫ్ అకౌంట్లలో జమ చేస్తామని, సిపిఎస్ ఉద్యోగులకు 90% నగదు చెల్లిస్తామని పేర్కొన్నారు. కాని నేటి వరకు వాటి ఊసేలేదు.

తదుపరి 01.07.2022 నుండి డిఏ 26.39% పెంపుదల చేస్తూ జిఓ ఎంఎస్ నం.113 ఆర్థిక; తేదీ.21.10.2023న ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈ జిఓలో సైతం అదే తరహా మోసం. ఈ ఉత్తర్వుల ప్రకారం నగదు చెల్లింపు నవంబర్ 2023 మాసం జీతాలతో చెల్లించడం జరిగింది. 01.07.2022 నుండి 31.10.2023 వరకు రావలసిన 16 నెలల పిఎఫ్‌కు జమచేసి బకాయిలు, సిపిఎస్ వారికి 90% నగదు 2024 ఏప్రిల్, జూలై, అక్టోబర్ నెలలో చెల్లిస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వం తాను ఇచ్చిన జిఓలను తానే అమలు చేయక పోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడంకాక మరేమిటి?

తాజాగా ఎన్నికల హడావిడి నేపథ్యంలో 01.01.2023 నుండి డిఏ 30.03%కు పెంపుదల చేస్తూ జిఓ ఎంఎస్ నం.28 ఆర్థిక; తేదీ. 15.03.2024న ఇచ్చారు. నగదుగా చెల్లింపు ఏప్రిల్ 2024 నెల జీతాలతో పాటు చెల్లిస్తామని పేర్కొన్నారు. 01.01. 2023 నుండి 31.03.2024 వరకు 15 నెలల బకాయిలు 2024 ఆగష్టు, నవంబర్ 2025 ఫిబ్రవరి మాసాలలో పిఎఫ్‌కు జమ చేస్తామని పేర్కొన్నారు.



## ఉపాధ్యాయుల జీతాల సమస్య పరిష్కరించాలి

రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల జీతాల సమస్యను పరిష్కరించాలని మార్చి 12న డీఈఓ ఆఫీస్ఎదుట ధర్నా యు.టి.ఎఫ్ జిల్లాశాఖ ధర్నా నిర్వహించింది. ధర్నా ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ సమస్యకు పూర్తి బాధ్యత ఎంఈఓ, ఇతర అధికారులదే అన్నారు. సమస్య వేగంగా పరిష్కారం కాకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ అధికారుల అలసత్వం వల్ల ఉద్యోగుల కుటుంబాలు ఎంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం యూటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా, రాష్ట్ర కమిటీ చేస్తున్న కృషిని వివరించారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేస్తామన్నారు.

ధర్నా నేపథ్యంలో సంఘ నాయకులను చర్చలు ఆహ్వానించి, డిఎస్ఈఓ డివైఈవో, ఏడీలు సమక్షంలో చర్చలు జరిగాయి. జీతాలు సమస్య త్వరగా పరిష్కారం చేస్తామని ఎంఈఓ ఆఫీసులో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిఇఓ రాతపూర్వకంగా హామీ ఇవ్వడం ధర్నా విరమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి, జిల్లా కార్యదర్శులు ఎన్.రవిబాబు, ఎం. రమేష్ బాబు, దయానిధి, ప్రకాశరావు, ఎం. శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు, రాజమండ్రి నగరశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే 01.07.2023 నుండి పెంపుదల చేయవలసిన డిఏ 33.67% కూడా మంజూరు చేస్తూ జిఓ ఎంఎస్ నం.30 ఆర్థిక; తేదీ.15.03.2024 విడుదల చేయడం జరిగింది. ఈ ఉత్తర్వుల ప్రకారం నగదుగా చెల్లింపు జూలై 2024 నెల జీతాలతో పాటు, 01.07. 2023 నుండి 30.06.2024 వరకు 12 నెలల బకాయిలు 2024 సెప్టెంబర్, డిసెంబర్, 2025 మార్చి నెలలలో పిఎఫ్‌కు జమ చేయడం జరుగుతుంకది. అదే మాసాలలో సిపిఎస్ వారికి 90% నగదుగా చెల్లిస్తామని పేర్కొన్నారు. అంటే ఈసారి డిఏలే కాదు నగదు, బకాయిల చెల్లింపు భారం కూడా రాబోయే ప్రభుత్వంపైనే వేసారు.

ఇలా ఒక ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి అమలు చేసే బాధ్యత రాబోయే ప్రభుత్వంపై మోపడం విడ్డూరం. ఒకవేళ వచ్చే ప్రభుత్వం అమలు చేయలేకపోతే మేము ఇచ్చాం...వారు ఇవ్వలేదు...అంటూ నెపం వేయవచ్చు. తమది ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వమని డబ్బాలు కొట్టుకోవచ్చు..

కేంద్ర ప్రభుత్వం 6 నెలలకు ఒకసారి పెంపుదల చేసిన డిఏకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఉద్యోగులకు డిఏ పెంపుదల చేయడం రివాజు కాని ఈ ప్రభుత్వం ఆ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది. ఎప్పుడు ఇస్తారో, బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో కూడా తెలియపని పరిస్థితి. ఎన్నికలు సమీపించకపోతే ప్రస్తుతమిచ్చిన రెండు డిఏల ఉత్తర్వులు కూడా వచ్చేవికావు. ఇక బకాయిల సంగతి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది.

ఈ విధంగా ఈ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులందరినీ రాష్ట్ర ప్రభుత్వం తన జిమ్మికులతో మరోసారి మోసం చేసింది. ఇటువంటి ప్రభుత్వాలకు రానున్న కాలంలో తగిన గుణపాఠం చెప్పాలి. ✧

## పాఠకుల అభిప్రాయాలు




ఐక్యఉపాధ్యాయ ఫిబ్రవరి మాస పత్రికలో ఎం.జోగి రాజు గారి చిన్న కథ 'సెల్ ఫోన్లు మాట్లాడుకుంటే...” చాలా బాగుంది. చూడటానికి హాస్యంగా కనిపించినా వాస్తవాన్ని ప్రతిబింబించింది. నాకు నచ్చిన పుస్తకం శీర్షికలో “మహామానవి మేరీ క్యూరి” గురించి తెలియని విషయాలు తెలిసాయి. ఆమె ఉన్నతమైన వ్యక్తిత్వం అందరికీ ఆదర్శం.

– రాగం కనక ఉదయ సూర్యభాస్కర రావు,
జెడ్.పి.పి. హైస్కూల్, వల్లూరు

మార్చి నెల మన పత్రిక రంగుల హంగులు అద్దుకుని చూడముచ్చటగా ఉంది. మన సంఘం అభిమాన పత్రికను ఈ విధంగా తీర్చిదిద్దడానికి కృషి చేసిన ప్రధాన సంపాదకులకు, మిగిలిన సంపాదకవర్గ సభ్యులకు అభినందనలు, ధన్యవాదాలు, కృతజ్ఞతలు. రాబోయే కాలంలో మరింత ఉన్నతంగా మన పత్రిక రూపొందాలని, రూపొందుతుందని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ, ఆ కృషిలో మా పూర్తి సహాయ, సహకారాలు తప్పక అందిస్తామని తెలుపుకుంటూ.....ఉద్యమాభివందనాలతో...

– పి.వి.నరసింహారావు, వి.కనకదుర్గ, ఏలూరు

దేశంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మన కర్తవ్యాన్ని డా॥బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో రచించబడిన రాజ్యాంగపు వెలుగులో పరిశీలించవలసి ఉంది.

**"ఒక గొప్ప మార్పురావాలంటే విప్లవం తప్పనిసరి. విప్లవమూ, సమాజంలోని మార్పు ఒకటి కావు, విప్లవం అధికార పార్టీలను మారుస్తుంది. మారిన పార్టీల వల్ల వివిధ రంగాలలో సమాజ ధోరణి మారేటట్లుగా ఉంటే అది సాంఘిక విప్లవంగా భావించవచ్చు".**

– ఆగస్ట్ 8, 1930 నాగపూర్ సభలో అంబేద్కర్

డా॥ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి సంకేతం. గొప్ప స్ఫూర్తిప్రదాత, నిమ్న కులంలో జన్మించిన ఆయన కులవివక్షను స్వయంగా అనుభవించారు. ఎంత విద్య అభ్యసించినా, ఎన్ని ఉన్నత పదవులు నిర్వహించినా కులవివక్షకు ఆయన గురికాక తప్పలేదు. అంబేద్కర్ కేవలం దళితుల కోసం పోరాడిన వ్యక్తి మాత్రమే కాదు. గొప్ప రాజనీతిజ్ఞుడు, న్యాయ శాస్త్ర కోవిదుడు. స్వతంత్ర భారత రాజ్యాంగ రచనలో ఆయన కీలక పాత్ర పోషించి రాజ్యాంగ నిర్మాతగా పేరు




గడించాడు. ఆయన గొప్ప ఆర్థిక వేత్త కూడా. భూ సమస్యతో సహా అనేక అంశాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించాడు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు, కార్మిక సమస్యలు, మార్క్సిజం తదితర అనేక అంశాలపై ఆయనకు నిర్దిష్టమైన అభిప్రాయాలు వున్నాయి.

కులవ్యవస్థ సహజమైనది, స్వాభావికమైనది ఎంతమాత్రం కాదని, ఇది పాలక వర్గాలు పాలితులపై బలవంతంగా రుద్దిన విషపూరిత వ్యవస్థ అని, దీనికి మూలం హిందూమత పునాదులేనని సూత్రీకరించాడు. గుప్తుల కాలంలోనే అటు ఇటుగా అస్పృశ్యత మానవ జీవితంలోకి ప్రవేశించిందని నిర్ధారించాడు. నాసిక్ జిల్లా యివోలాలో 1935 అక్టోబర్ 13న ఒక సదస్సులో చేసిన అధ్యక్షోపన్యా సంలో "హిందూ మతంలో పుట్టనైతే పుట్టాను కానీ హిందువుగా మాత్రం మరణించను" అనే ఏకవాక్య ప్రకటనతో హిందూ మతాన్ని విడిచి పెట్టాననే నిర్ణయాన్ని ప్రకటించాడు.



**కె.సురేష్‌కుమార్**
యుటీయఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

అంబేద్కర్ వాస్తవిక చరిత్రకారుడు కూడా. చరిత్ర ఆధారంగా శాస్త్రీయంగా సామాజిక, ఆర్థిక కోణాల నుంచి కొన్ని నిర్ధారణలు చేసాడు. సామాజిక పరివర్తన, సామాజిక విప్లవాలకు విద్య, ఆర్థి కాంశాలే ముఖ్యమని సూత్రీకరిచాడు. "స్వతంత్ర భారత దేశంలో అందరికీ సమాన హక్కులు లేనప్పుడు, సాంఘిక వ్యవస్థలో మార్పు రానప్పుడు ఈ దేశానికి ప్రజాస్వామ్యం పనికిరాదు. కమ్యూనిజం లాంటిదేదో రావాలి" అనేవాడు. 1956లో ఖాట్మండులో జరిగిన నాలుగవ ప్రపంచ బౌద్ధుల సమావేశంలో "బుద్ధుడు – కార్లమార్క్స్" అనే అంశంపై ప్రసంగిస్తూ "బౌద్ధం స్వంత ఆస్తిని నిషేదిస్తున్నది, కమ్యూనిజమూ స్వంత ఆస్తి వద్దంటున్నది. అయితే రెండూ అవి అనుసరిస్తున్న విధానాలలో భేదిస్తున్నాయి. బుద్ధునిది గణతంత్ర విధానము, ప్రజాస్వామ్యము.

కమ్యూనిజం కార్మికవర్గ నియంతృత్వంపై ఆధారపడింది. గనుక, బుద్ధుని మార్గమే మానవులకు శాంతియుతంగా జీవించడానికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డాడు. అయితే, కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆయనకు కరతలామలకాలు, వాటిపై ఆయనకు అపార గౌరవం ఉంది. పరిస్థితులకనుగుణంగా సిద్ధాంతాలను అన్వయిస్తూ ప్రయోజనాత్మకంగా సాగిపోవాలం టాడు. భారత దేశం బౌద్ధమత సిద్ధాంతాలను అనుసరించ లేకపోతే ఐరోపా దేశాలలో జరిగిన ఘర్షణ ఆసియాలో అనివార్యమవుతుందని జోస్యం చెప్పాడు. ఏమైనా భారత దేశం ఎప్పటికో ఒకప్పటికి కమ్యూనిస్టు దేశం అవుతుందన్నది ఆయన నమ్మకం. ఆయనకు మార్క్సు అన్నా, మార్క్సు రచనలన్నా ఎనలేని గౌరవం. (ఆయన మరణించేముందు రాత్రి తన ప్రక్కన వున్న అతికొద్ది పుస్తకాలలో "దాస్‌కేపిటల్" ఒకటి)

తాను రచించిన రాజ్యాంగంలో లక్ష్యాల తీర్మానం స్పష్టంగా లేదని, అది దేశంలో పరిశ్రమలు, భూమిని జాతీయం చేయడం గురించి స్పష్టత లేదని విమర్శించాడు. బడుగు వర్గాల్లో విద్యావ్యాప్తి గురించి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డాడు.

విద్య వంటి కీలక అంశాలు అప్పగించబడిన సంస్థలు బడుగు వర్గాలను నిర్లక్ష్యం చేయకుండా తన ప్రత్యక్ష నియంత్రణలో కొన్ని పర్యవేక్షక ఏజెన్సీలను ప్రభుత్వం నియమించాలన్నాడు. గాంధీ సిద్ధాంతం ప్రాతిపదికగా రూపొందించబడిన వార్దా విద్యా పథకాన్ని విమర్శించాడు. ప్రస్తుత విద్యా వ్యవస్థ మంచి ప్రొఫెసర్లను తయారు చేయలేదని, విశ్వ విద్యాలయ విద్యకు సంబంధించి సాడ్లర్ కమీషన్ సిఫార్సులు మేలైనవని అభిప్రాయపడ్డాడు. విశ్వ విద్యాలయ విద్య ఆధునిక ప్రపంచ అవసరాలను తీర్చేదిగా ఉండాలని, వాటిని గుమాస్తాలకు శిక్షణ యిచ్చే కేంద్రాలుగా కాక విజ్ఞానానికి నెలవులుగా రూపొందించాలన్నాడు. అంబేద్కర్ దృష్టిలో చదవడం, తెలుసు కోవడం కన్నా పవిత్రమైనదేమీ లేదు.




ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా అమరవీరుల ఆశయాల బాటలో ప్రయాణం సాగించే నేటితరం కార్యకర్తలకు కరదీపికగా మన యుటియఫ్ ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితమైన వారి జీవితాలను సంక్షిప్తంగా తెలియజేస్తూ "మన ఉద్యమ నిర్మాతలు" పుస్తకం ప్రచురించడం జరిగింది. యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా చదవలసిన పుస్తకం. పుస్తక ప్రతులకు మీ జిల్లా శాఖలను సంప్రదించండి. వెల రూ.80/-

– ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్, రాష్ట్ర కమిటీ

ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడడమే కాదు సమయం వచ్చినప్పుడు రాజ్యాంగాన్నే మార్చేస్తామనే సంకేతాలు పదేపదే ఇస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులైన మన పూర్వీకులు చేసిన సుదీర్ఘ సమరశీల పోరాటాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం. వారంతా మన దేశాన్ని కుల, మత వివక్షకు తావులేని, ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు లేని దేశంగా చూడాలని కలలుగన్నారు. స్వతంత్ర భారతంలో మతతత్వ వాసనలు లేని రాజకీయాలను కాంక్షించారు. వారి ఆకాంక్షలకు ప్రతిరూపంగానే డా॥బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వం లో మన రాజ్యాంగం రూపొందించబడింది.

కాని ఆ స్వాతంత్ర్య ఉద్యమంలో వీసమెత్తు పాత్ర కూడా లేని వారు దేశ విభజన తర్వాత మన దేశాన్ని హిందూమత రాజ్యంగా మార్చాలని ప్రయత్నించారు. కాని కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా జరిగిన మన స్వాతంత్ర్య పోరాట వారసత్వంగా ఏర్పడిన ప్రభుత్వాలు వారి ఆటలు సాగనివ్వలేదు.

డా॥అంబేద్కర్ నేతృత్వంలో రచించబడిన మన రాజ్యాంగం లౌకిక భారతదేశాన్ని ఆవిష్కరించింది. ఇది తమ హిందూ రాష్ట్ర లక్ష్యానికి అడ్డుగా ఉన్నందునే వారు పనిగట్టుకుని రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను నాశనం చేయడానికి పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ)ను ఆయుధంగా ప్రయోగిస్తున్నారు. వారి ఆగడాలను ఆపకపోతే దేశంలోని ప్రజలందరూ నష్టపోతారు.

డా॥అంబేద్కర్ వ్యాఖ్యానించినట్లు పాలకుల వైఫల్యం వల్ల రాజ్యాంగం సంక్షోభంలో పడితే, రాజ్యాంగమే తనను తాను రక్షించుకుంటుంది. అవును.. భారత రాజ్యాంగం భారత పౌరులమైన మనకు ఇచ్చిన ఓటు అనే ఆయుధం ఉపయోగించి రాజ్యాంగ భక్షకులను నిలువరించడం ద్వారా మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోగలం, తద్వారా మనల్ని మనం రక్షించుకోగలం. "సంవిధాన్ రక్షతి రక్షితః". అలా ఈ ఎన్నికలవేళ మనం మన రాజ్యాంగ రక్షణ కర్తవ్యాన్ని నిర్వర్తించడమే రాజ్యాంగ నిర్మాతకు మనం ఇవ్వగలిగిన ఘనమైన నివాళి.

"పోయిన హక్కులు పొందడానికి ప్రార్థనలు, బ్రతిమాలడాలు పనికిరావు. పోరాడాలి – పోరాడి తెచ్చుకోవలసిందే" ¤

(11వ పేజీ తరువాయి)

## ఏవిఎస్ స్మారకోపన్యాసం

అనే కథ ద్వారా అప్పటి బ్రాహ్మణులు గిరిజన యువతులతో కలిసి సంతానోత్పత్తి చేశారు అని అర్థం అవుతుంది.

మహాభారతంలో భీష్ముని తండ్రి అయిన శాంతనుడు గణ నాయకురాలైన గంగాదేవిని వివాహమాడి, ఆమె విధించిన షరతు ప్రకారం వారికి పుట్టిన పిల్లలను గంగాదేవికి అప్పగించాడు. దీనివలన అర్థమవుతున్నది ఏమిటంటే పురాణకాలంలో జనాభాను వృద్ధి చేసుకోవడానికి ప్రతి గణమూ ప్రయత్నించేది.

ఈ క్రమంలో ఏ తెగవారు, ఎవరితోనైనా కలిసి తమ తెగను, ప్రజా సంపదను అభివృద్ధి చేసుకోవచ్చు. అంతేకాదు పరిణామ క్రమంలో భారతీయుల మూలాలను పరిశీలించినట్లయితే మనమంతా హోమోసెపియన్ మానవులం. భారతదేశంలో ప్రస్తుతం ఉన్న జాతి మూడు తెగల సమాహారం. 75 వేల సంవత్సరాల క్రితం ఆఫ్రికా ఖండం నుండి వచ్చిన ఒక తెగ, హరప్పా నాగరికతలో ఉన్న ఇంకొక తెగ మరియు 1500 సంవత్సరాల క్రితం మధ్య ఆసియా నుండి వచ్చిన మరొక తెగ ఈ మూడు తెగల సంక్రమణం వలన ఏర్పడిన సంతతియే మన భారత జాతి. అందువలన భారతీయులను ఇప్పుడు మతం పేరుతో విభజించాలని అనుకోవడం మూర్ఖత్వం. ఇంత చారిత్రిక, పౌరాణిక నేపథ్యం ఉన్న భారతదేశంలో మతం పేరిట విద్వేషాన్ని రెచ్చగొట్టడం మంచిది కాదు. భారతదేశం, గౌతమ బుద్ధుడు వంటి తత్వవేత్తను, ఆర్యభట్ట, చరకుడు, వరాహమిహిరుడు వంటి శాస్త్రవేత్తలను ప్రపంచానికి అందించింది. తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అతి పెద్దవి.

స్వాతంత్రోద్యమ కాలంలో అన్ని మతాలు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఐకమత్యంగా పోరాడారు. ప్రపంచంలోని ఏ దేశంలో అయినా జరిగిన స్వాతంత్ర ఉద్యమాల కన్నా భారతదేశ స్వాతంత్ర సమరం గొప్పది. అహింస మార్గంలో నడిచి అందరికీ ఆదర్శప్రాయం అయింది. అయితే ఈనాడు మతోన్మాదులు భారతదేశాన్ని మత కలహాలతో నింపుతున్నారు. విద్యారంగంలో సిలబస్‌నూ మారుస్తున్నారు. చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పదవ తరగతి సిలబస్‌లో లేకుండా చేశారు. మొగల్ సామ్రాజ్య చరిత్ర పుస్తకాల్లో లేకుండా చేస్తున్నారు. నిజానికి మొగల్ చక్రవర్తుల కాలంలో భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందింది. చివరి మొగలు చక్రవర్తి ఔరంగజేబ్ పరిపాలనా కాలం నాటికి, ప్రపంచ జిడిపిలో భారతదేశం వాటా 27% ఉంది. అది బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచిపెట్టే కాలానికి కేవలం రెండు శాతానికి మాత్రమే పరిమితమైందని గమనించాలి.

ఇట్లాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని, మత కలహాలతో నాశనం అయిపోయిన ఆఫ్ఘనిస్థాన్ లాగా చేసుకుందామా? అభ్యుదయవాదాన్ని లౌకిక విధానాన్ని ఆచరించి అభివృద్ధి చెందిన క్యూబా, వియత్నాం మొదలైన దేశాలు వలె అభివృద్ధి సాధించుకుందామా? అన్నది ప్రజలు ఆలోచించాలి. మనం "సంఘ కార్యకర్తలుగా లౌకికవాదాన్ని కాపాడుకోవాలి. శాస్త్రీయ విద్యను పిల్లలకు అందించాలి". ఈ విధంగా సమాజాన్ని మార్చాలి అనే ఆశయంతోనే ఏవిఎస్ మన సంఘ నిర్మాణం చేసారు. ఆ ఆశయాన్ని కార్యకర్తలుగా మనం నెరవేర్చాలి. విద్యలో లౌకికతత్వాన్ని బోధించాలి. ప్రమాదపుటంచుల్లో ఉన్న విద్యారంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. దానికి ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలి.



# మనిషే... నిటారుగా నిలబడే జంతువు..

ఇప్పుడున్న ప్రతిదీ ఏ రూపంలోనే వున్నదో ఆ రూపంలోనే సృజించబడింది అంటారు కొందరు. ప్రస్తుత రూపం పరిణామ క్రమంలో ఏర్పడిందే అంటారు మరి కొందరు. ఎవరు ఏమి చెప్పినా నిరూపణ చేయాల్సిందే. అలా నిరూపణ చేయలేనప్పుడు విశ్వాసం, నమ్మకం అని అంగీకరిస్తే అది నీ వ్యక్తిగతం. వ్యక్తిగత నమ్మకాన్ని లేదా విశ్వాసాన్ని సామూహికం చేయడం అశాస్త్రీయం.

మన చుట్టూ ఉన్న వస్తువులు, జంతువులకు రకరకాల పేర్లు ఉన్నాయి. ఒక వాస్తవమేమంటే పేర్లు ఉన్నాయని వాటికి తెలియవు. నిటారుగా నిలబడ్డ జంతువుకి మాత్రమే తెలుసు. ఎందుకంటే వాటికి పేర్లు పెట్టింది నిటారుగా నిలబడ్డ జంతువులు మాత్రమే. వస్తువులు, జంతువులకే కాదు పక్షులు, చేపలు, రంగులు, నీరు, వాయువు, వర్షం, తుఫాను ఇలాంటి పేర్లు నిటారుగా నిలబడే జంతువే పెట్టింది. చివరకు తనకు మనిషి అనే పేరు పెట్టింది కూడా ఆ జంతువే. ఇలా ఎందుకు నిటారుగా నిలబడ్డ జంతువు తనకు తాను మనిషి అని పేరు పెట్టుకున్నది... మిగిలిన జీవులు ఎందుకు నిలబడలేదు... పెద్ద ప్రశ్న ఏమంటే... మనిషే నిటారుగా నిలబడ్డాడా... నిటారుగా నిలబడ్డ వాడినే మనిషి అన్నారా... ఏది వాస్తవం?



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

**శాస్త్రీయ వివరణ :**

జంతువులు గుంపులుగా నివాసం ఉంటాయి. చెట్లు ఎక్కడం దిగడం కోసం కాళ్లు చేతులు ఉపయోగిస్తూ ఉంటాయి. కానీ చదునైన నేలపై కదలవలసి వస్తే మాత్రం రెండు కాళ్లపై నిలబడి నడవడం అలవాటు చేసుకుంటాయి. అది ఒక ప్రత్యేకమైన సందర్భం. జంతువులు అవసరమైనప్పుడు మాత్రమే ఇలా చేస్తాయి. కొన్ని జంతువులు ఆ విధంగా నడుస్తున్న సందర్భంలో వాటి నడక వంకర టింకరగా ఉంటుంది. అయితే సుదూర ప్రాంతాలకు ఆహార సేకరణ కోసం వెళ్లాల్సి వస్తే జంతువులు అప్పుడప్పుడు నిలబడటం, రెండు కాళ్లపై నిలబడి ముందరి భాగాన్ని చూడటం శత్రు జంతువుల్ని గమనించటం, లేదా దాడి చేయడానికి నిటారుగా నిలబడం అలవాటు చేసుకున్నాయి. అప్పుడప్పుడు తన జీవనం మార్గంలో నిటారుగా ఎక్కువ సేపు నిలబడటానికి అలవాటు పడినటువంటి జీవులు క్రమేపీ తమ నిర్మాణ ఆకృతిని మార్చు కున్నాయి. వేగంగా కదలడానికి, ముందున్న దూర ప్రాంతాన్ని చూడడానికి ఈ నిటారుతనం వీలైంది. నిటారుగా నిలబడ్డ జీవుల శ్వాస వ్యవస్థ స్వేచ్ఛగా మారింది. శరీరం అన్ని భాగాలకు, మెదడుకు రక్తప్రసరణ వ్యవస్థ సాఫీగా సాగింది. దీనివల్ల మెదడు అనే పదార్థం చైతన్యపూరితంగా మారింది. తద్వారా జ్ఞానేంద్రియ వ్యవస్థ అభివృద్ధి చెందింది. పరిసరాలకనుగుణంగా తన శరీర నిర్మాణాన్ని, ఆహారపు అలవాట్లను మార్చుకోగలిగిన జీవులు అభివృద్ధి చెందాయి. అలా మార్చుకోలేని జీవులు అంతరించి పోయాయి. లేదా అదే రూపంలో ఉండిపోయాయి. అలా పరిణామం చెందిన ఒక నిటారు జీవే మానవుడుగా పిలవబడ్డాడు. నిటారుతనం, రక్తప్రసరణ వ్యవస్థ, మెదడు చైతన్యం, జ్ఞానేంద్రియాల అభివృద్ధి జంతువుల నుండి నిటారు జీవి వేరు పడడానికి దోహదం తీశాయి. నిప్పు, ఆహార ఉత్పత్తి వల్ల పూర్తిస్థాయిలో జంతువుల నుండి మానవుడు వేరుపడ్డాడు.

**శాస్త్రీయ ఆధారాలు :**

కార్బన్ డేటింగ్, వివిధ ప్రాంతాల్లో కనుగొన్న శిలాజాల నుండి సేకరించిన శాస్త్రీయ ఆధారాల ప్రకారం "హెూమో సేపియన్" అనే ఒకానొక వానరజాతి నుండి మనిషి అనే నిటారుగా నిలబడ్డ జీవి ఆఫ్రికా ఖండంలో పరిణామం చెందాడని నిరూపించ బడింది. ఈ మానవ జాతి ఆహార సేకరణ కోసం వివిధ ప్రాంతాలకు విస్తరించడం జరిగింది. కనుక నిటారుగా నిలబడ్డ జంతువే తనకు తాను మనిషి అని పేరు పెట్టుకుంది.

**మానవుని ప్రత్యేకత..**

సాధారణంగా జంతువు బాహ్య ప్రకృతిని వినియోగించు కుంటుంది. కాని, మనిషి తన ఆలోచనలతో ప్రకృతిని తన ప్రయోజనాలను నెరవేర్చేలా మార్పు చేసుకుని, ఆ ప్రకృతి పైన పెత్తనం చెలాయిస్తున్నాడు. తినగలిగిందల్లా తినడం నేర్చుకున్నట్లే, ఏ శీతోష్ణస్థితిలోనైనా బ్రతకడం నేర్చుకున్నాడు. చేతులు, కాళ్లు, సర్వాంగాలు, మెదడు సంయుక్తంగా పనిచేయటం మనిషి ప్రత్యేకత. తద్వారా సంక్లిష్ట కార్యాలను చేయగలడు. వేటతో ప్రారంభించి పశువులను మచ్చిక చేసుకోవడం, తద్వారా వ్యవసాయం చేయడం ప్రారంభమైంది. చేతి పనులతో ప్రారంభమైన నైపుణ్యం, కళలు, విజ్ఞాన శాస్త్రంగా అభివృద్ధి చెందింది. గుంపు జీవనం నుంచి తెగ, తెగల నుంచి జాతులు, జాతుల నుంచి రాజ్యాలు ఆవిర్భవించాయి. ఇదంతా ఒక పరిణామక్రమంలో జరిగిందే తప్ప ఒక్క రోజులోనో లేదా ఒక్క సంవత్సరంలోనో జరిగిన మార్పు కాదు.

**ఏదైనా పరిణామక్రమంలోనే...**

ఈరోజు మనం అనుభవిస్తున్న ఏదైనా ఒక్కరు తయారు చేసింది కాదు. ఒక్కరోజులోనే తయారైంది కూడా కాదు. పరిణామ క్రమంలో మార్పు చెందిందే. అలాగే ప్రస్తుతం మనం చూస్తున్న ప్రతిదీ ఇదే రూపంలో ఉంటుందనే గ్యారంటీ లేదు. మనిషైనా, జంతువు అయినా లేదా మరేవస్తువైనా మరొక రూపంలో కూడా మారవచ్చు. ఏదీ సృష్టించ చేయలేము... దేనినీ నాశనం చేయలేము... ఒక రూపంలో ఉన్న దాన్ని మరొక రూపంలోకి మార్చగలము... కనుక విశ్వంలో ఉన్న శక్తి స్థిరం. రూపం మాత్రం అస్థిరం....

## UTF AP New DA Table @ 30.03% Difference DA @ 3.64% of AP Govt. Employees UTF

| Basic Pay | New DA @30.03% | Old DA @26.39% | Diff @3.64% | CPS @10% | CPS @90% | Basic Pay | New DA @30.03% | Old DA @26.39% | Diff @3.64% | CPS @10% | CPS @90% |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **20000** | 6006 | 5278 | 728 | 73 | 655 | **61960** | 18607 | 16351 | 2256 | 226 | 2030 |
| **20600** | 6186 | 5436 | 750 | 75 | 675 | **63660** | 19117 | 16800 | 2317 | 232 | 2085 |
| **21200** | 6366 | 5595 | 771 | 77 | 694 | **65360** | 19628 | 17249 | 2379 | 238 | 2141 |
| **21800** | 6547 | 5753 | 794 | 79 | 715 | **67190** | 20177 | 17731 | 2446 | 245 | 2201 |
| **22460** | 6745 | 5927 | 818 | 82 | 736 | **69020** | 20727 | 18214 | 2513 | 251 | 2262 |
| **23120** | 6943 | 6101 | 842 | 84 | 758 | **70850** | 21276 | 18697 | 2579 | 258 | 2321 |
| **23780** | 7141 | 6276 | 865 | 87 | 779 | **72810** | 21865 | 19215 | 2650 | 265 | 2385 |
| **24500** | 7357 | 6466 | 891 | 89 | 802 | **74770** | 22453 | 19732 | 2721 | 272 | 2449 |
| **25220** | 7574 | 6656 | 918 | 92 | 826 | **76730** | 23042 | 20249 | 2793 | 279 | 2514 |
| **25940** | 7790 | 6846 | 944 | 94 | 850 | **78820** | 23670 | 20801 | 2869 | 287 | 2582 |
| **26720** | 8024 | 7051 | 973 | 97 | 876 | **80910** | 24297 | 21352 | 2945 | 295 | 2651 |
| **27500** | 8258 | 7257 | 1001 | 100 | 901 | **83000** | 24925 | 21904 | 3021 | 302 | 2719 |
| **28280** | 8492 | 7463 | 1029 | 103 | 926 | **85240** | 25598 | 22495 | 3103 | 310 | 2793 |
| **29130** | 8748 | 7687 | 1061 | 106 | 955 | **87480** | 26270 | 23086 | 3184 | 318 | 2866 |
| **29980** | 9003 | 7912 | 1091 | 109 | 982 | **89720** | 26943 | 23677 | 3266 | 327 | 2939 |
| **30830** | 9258 | 8136 | 1122 | 112 | 1010 | **92110** | 27661 | 24308 | 3353 | 335 | 3018 |
| **31750** | 9535 | 8379 | 1156 | 116 | 1040 | **94500** | 28378 | 24939 | 3439 | 344 | 3095 |
| **32670** | 9811 | 8622 | 1189 | 119 | 1070 | **96890** | 29096 | 25569 | 3527 | 353 | 3174 |
| **33590** | 10087 | 8864 | 1223 | 122 | 1101 | **99430** | 29859 | 26240 | 3619 | 362 | 3257 |
| **34580** | 10384 | 9126 | 1258 | 126 | 1132 | **101970** | 30622 | 26910 | 3712 | 371 | 3341 |
| **35570** | 10682 | 9387 | 1295 | 130 | 1166 | **104510** | 31384 | 27580 | 3804 | 380 | 3424 |
| **36560** | 10979 | 9648 | 1331 | 133 | 1198 | **107210** | 32195 | 28293 | 3902 | 390 | 3512 |
| **37640** | 11303 | 9933 | 1370 | 137 | 1233 | **109910** | 33006 | 29005 | 4001 | 400 | 3601 |
| **38720** | 11628 | 10218 | 1410 | 141 | 1269 | **112610** | 33817 | 29718 | 4099 | 410 | 3689 |
| **39800** | 11952 | 10503 | 1449 | 145 | 1304 | **115500** | 34685 | 30480 | 4205 | 421 | 3785 |
| **40970** | 12303 | 10812 | 1491 | 149 | 1342 | **118390** | 35553 | 31243 | 4310 | 431 | 3879 |
| **42140** | 12655 | 11121 | 1534 | 153 | 1381 | **121280** | 36420 | 32006 | 4414 | 441 | 3973 |
| **43310** | 13006 | 11430 | 1576 | 158 | 1418 | **124380** | 37351 | 32824 | 4527 | 453 | 4074 |
| **44570** | 13384 | 11762 | 1622 | 162 | 1460 | **127480** | 38282 | 33642 | 4640 | 464 | 4176 |
| **45830** | 13763 | 12095 | 1668 | 167 | 1501 | **130580** | 39213 | 34460 | 4753 | 475 | 4278 |
| **47090** | 14141 | 12427 | 1714 | 171 | 1543 | **133900** | 40210 | 35336 | 4874 | 487 | 4387 |
| **48440** | 14547 | 12783 | 1764 | 176 | 1588 | **137220** | 41207 | 36212 | 4995 | 500 | 4496 |
| **49790** | 14952 | 13140 | 1812 | 181 | 1631 | **140540** | 42204 | 37089 | 5115 | 512 | 4604 |
| **51140** | 15357 | 13496 | 1861 | 186 | 1675 | **144150** | 43288 | 38041 | 5247 | 525 | 4722 |
| **52600** | 15796 | 13881 | 1915 | 192 | 1724 | **147760** | 44372 | 38994 | 5378 | 538 | 4840 |
| **54060** | 16234 | 14266 | 1968 | 197 | 1771 | **151370** | 45456 | 39947 | 5509 | 551 | 4958 |
| **55520** | 16673 | 14652 | 2021 | 202 | 1819 | **154980** | 46540 | 40899 | 5641 | 564 | 5077 |
| **57100** | 17147 | 15069 | 2078 | 208 | 1870 | **158880** | 47712 | 41928 | 5784 | 578 | 5206 |
| **58680** | 17622 | 15486 | 2136 | 214 | 1922 | **162780** | 48883 | 42958 | 5925 | 593 | 5333 |
| **60260** | 18096 | 15903 | 2193 | 219 | 1974 | **166680** | 50054 | 43987 | 6067 | 607 | 5460 |

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు అప్రెంటీస్ కాలంలో 50 రోజులు జీతనష్టపు సెలవు పెట్టుకుని ఇన్-సర్వీస్ బియడ్‌కి వెళ్ళారు. అప్రెంటీస్ కాలంలో జీత నష్టపు సెలవు వాడుకోవచ్చునా? సదరు కాలాన్ని నోషనల్ ఇంక్రిమెంట్‌కు పరిగణిస్తారా?

**– పవన్‌కుమార్,** ఇ-మెయిల్

**జవాబు** : అప్రెంటీస్ కాలంలో జీత నష్టపు సెలవు పెడితే ఆ మేరకు అప్రెంటీస్ పీరియడ్ పొడించబడుతుంది.

**ప్రశ్న** : ప్రభుత్వ అనుమతితో 16.03.2024 నుండి విదేశాలకు వెళితే వేసవి సెలవుల అనంతరం జాయిన్ అయితే వేసవి సెలవులకు అనుమతిస్తారా?

**– కె.చంద్రశేఖర్ రెడ్డి,** ఉదయగిరి

**జవాబు** : 16.03.2024 నుండి వేసవి సెలవుల ముందు రోజు వరకు సెలవు మంజూరు చేస్తారు. వీటిని వేసవి సెలవులకు సఫిక్స్‌గా వాడుకోవచ్చు. అయితే ముందుగా దరఖాస్తు చేయాలి.

**ప్రశ్న** : హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్న పిజిటిలకు ఇచ్చిన ఇంక్రిమెంట్ మూలవేతనంలో కలపవచ్చా?

**– పి.కిషోర్‌కుమార్,** చిత్తూరు

**జవాబు** : హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్న పిజిటిలకు ఇంక్రిమెంట్ మంజూరు చేస్తూ డిటిఏ ఇచ్చిన ఉత్తర్వులు మెమో నం. Fin02-18069/10/2024-SEC-DTA, Dt.16.02.2024 నందు సదరు ఇంక్రిమెంట్ వారి మూలవేతనంలో కలపరాదని స్పష్టంగా తెలియజేయడం జరిగింది.

**ప్రశ్న** : ఉద్యోగ విరమణ ఉపాధ్యాయుడు 75,000/-ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ ప్రతిపాదనలు ఎలా పంపుకోవాలి?

**– బి.సీతారామయ్య,** ఆత్మకూరు

**జవాబు** : ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు మెడికల్ రీయింబర్స్‌మెంట్ ప్రతిపాదనలు ఆన్‌లైన్ ద్వారా సిఎస్ఇకి పంపుకోవాలి. అందుకొరకు cse.ap.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి దానిలో ప్రతిపాదనలు అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయినికి భర్త మరణించినందున ఫ్యామిలీ పెన్షన్ వస్తున్నది. ఆమె జీతం మరియు ఫ్యామిలీ పెన్షన్ రెండూ ఆదాయపు పన్నులో చూపించాలా? ఎలా చూపించాలి?

**– ఎస్.రామబ్రహ్మం,** రాజమండ్రి

**జవాబు** : అవును. ఆమె జీతం, పెన్షన్ రెండూ ఆదాయపు పన్ను మదింపు కోసం చూపించాలి. ఫ్యామిలీ పెన్షన్‌ను ఇతర ఆదాయంలో చూపించాలి.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు జనవరి నుండి డిసెంబర్ వరకు సస్పెన్షన్‌లో ఉన్నారు. అనంతరం డిసెంబర్ 21న విధులలో చేరారు. సస్పెన్షన్ కాలానికి అర్ధజీతపు సెలవు మరియు సంపాదిత సెలవు మంజూరు చేసారు. అతని ఇంక్రిమెంట్ సెప్టెంబర్ మాసంలో వున్నది. ఇంక్రిమెంట్ ఎప్పుడు మంజూరు చేస్తారు?

**– శ్రీరామమూర్తి,** శ్రీకాకుళం

**జవాబు** : సస్పెన్షన్ కాలానికి అర్ధజీతపు మరియు సంపాదిత సెలవు మంజూరు చేసారు కాబట్టి ఆయనకు సెప్టెంబర్ మాసమునుండే ఇంక్రిమెంట్ మంజూరు చేస్తారు. అయితే ఆర్థిక లాభం వారు విధులలో చేరిన డిసెంబర్ 21వ తేదీ నుండి ఇస్తారు.

**ప్రశ్న** : 1995 డిఎస్‌సి ద్వారా ఎస్‌జిటిగా చేరిన ఉపాధ్యాయుడు 2009లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది ఫిబ్రవరి 4న విధులలో చేరారు. మరొక ఉపాధ్యాయుడు 1996 డిఎస్‌సి ద్వారా ఎస్‌జిటిగా చేరి, 2009లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది ఫిబ్రవరి 3న విధులలో చేరారు. ఇద్దరిలో ఎవరు సీనియర్?

**– అనిల్‌కుమార్,** విశాఖపట్నం

**జవాబు** : పాఠశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.142/సి3-1/11; తేదీ. 19.04.2011 ప్రకారం 1995 డిఎస్‌సి ద్వారా ఎంపికైన ఉపాధ్యాయుడే సీనియర్ అవుతారు.

**ప్రశ్న** : మా కుమారుని వయస్సు 20 సం॥లు, డిఎంఎల్‌టి చదువుతున్నాడు. గతంలో నేను 60 రోజులు చైల్డ్ కేర్ లీవు వాడుకున్నాను. మిగిలిన 120 రోజులు సెలవు ఇప్పుడు వాడుకోవచ్చా? వయోపరిమితి తొలగించారంటున్నారు వాస్తవమేనా?

**– శ్రీలక్ష్మి,** కడప

**జవాబు** : ఇటీవల ఇచ్చిన జిఓ ఎంఎస్ నం.36 జిఏడి; తేదీ. 16.03.2024నందు To take care of the "Minor Child" అనే పదాన్ని ఉపయోగించారు. దీనివలన 18 సం॥లు దాటిన పిల్లలుంటే చైల్డ్‌కేర్ లీవు వర్తించే అవకాశం లేదు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

ఉద్యమ వార్తలు

### అనకాపల్లి

మహిళల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. మార్చి 10న అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా మహిళా దినోత్సవం సందర్భంగా యుటియఫ్ శ్రామిక మహిళ సమన్వయ కమిటీ, ఐద్వా ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి ప్రభావతి మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం ప్రపంచవ్యాప్తంగా నినదించి పోరాడారని, పురుషులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, ఓటు హక్కు కావాలని, ఆస్తి హక్కు ఇవ్వాలని, మహిళలపై హింస అరికట్టాలని అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు.



పని ప్రదేశాల్లో లైంగిక దాడులు, గృహహింస కొనసాగడం దుర్మార్గ మన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి నాగశేషు, కే శాంతి, గూనూరు వరలక్ష్మి, పి మాణిక్యం, యుటిఎఫ్ అనకాపల్లి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ

**గండేపల్లి :** మహిళలు తమ హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి అన్నారు. మార్చి 10న గండేపల్లి మండలంలోని మురారి గ్రామంలో మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభావతి 'మహిళా సాధికారిత, సమాజంలో మహిళ పాత్ర' అనే అంశంపై మాట్లా డారు. మార్చి 8న అంతర్జాతీయంగా జరుగుతున్న మహిళా దినోత్సవానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. ఎంతోమంది చేసిన పోరాటాల ఫలితంగా అన్ని దేశాల్లో మహిళలకు కొన్ని హక్కులు లభించాయని గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని తమ హక్కుల కోసం పోరాటాలను సాగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అన్నరాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నగేష్, చక్రవర్తి, సాయిరామ్, పివివి.సత్య నారాయణ, సతీష్ బాబు, పి.నాగేశ్వరరావు, సుభాష్, రాజబాబు, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

### కోనసీమ



**అమలాపురం :** అమలాపురం ఎంప్లాయిస్ హోమ్ నందు యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి 10న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు గరగ సీతాదేవి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎల్.సి. ఐ.వెంకటేశ్వరరావు హాజరై ప్రసగిస్తూ మహిళలపై జరుగుతున్న అకృత్యాలు పోరాటాలతో మహిళలు ఎదుర్కోవా లన్నారు.

ముఖ్యవక్తగా హాజరైన శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ కె. ధనలక్ష్మి "మహిళల హక్కులకై ప్రధానంగా పోరాడేది పురుషులేనని, మహిళలు కూడా తమ హక్కుల కోసం జరిగే పోరాటంలో ముందుండాలని తెలియజేశారు. మహిళలపట్ల వివక్షపై పోరాడాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి. సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వర రావు, జిల్లా కోశాధికారి సిహెచ్.కేశవరావు, జిల్లా కార్యదర్శులు జివి.రమణ, పి. మురుగేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కుడిపూడి శ్రీనివాసరావు, టి.దుర్గాప్రసాద్, వి. రత్నం, బి.చంద్రకళ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బివిఎన్. చైతన్య, రాష్ట్ర కౌన్సిలర్ మేరీ రూతు సుమారు 200 మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి

మహిళలంతా ఐక్యతతో మెలుగుతూ హక్కులు సాధించుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్.టి.ఎఫ్.ఐ. జాతీయ కార్యదర్శి ఎన్ అరుణ కుమారి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ పక్షాన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 10న కొవ్వూరులో ఘనంగా జరిగాయి. యుటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి జయకర్, ఏ షరీఫ్ నేతృత్వంలో జిల్లా మహిళా సబ్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమణి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అరుణ కుమారి మాట్లాడుతూ మహిళలు చట్టాల పట్ల అవగాహన ఏర్పరచుకోవాలన్నారు.

### ఎన్.టి.ఆర్.



యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విజయవాడ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకల్ని వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మహిళకు ఆర్థిక స్వాతంత్రం ఉంటేనే తన కాళ్ళ మీద తాను నిలబడి తన పిల్లల్ని, కుటుంబాన్ని తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడే విధంగా తయారవుతుందన్నారు. కావున మహిళలకు ఆర్థిక స్వాతంత్రం ఇచ్చే విధంగా సమాజం, ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏ.ఎన్ కుసుమ కుమారి మాట్లాడుతూ నేడు ఆధునిక యుగంలో ఇంకా సమాజంలో మహిళలు ఇంకో రూపంలో వివక్ష గురవుతున్నారు ముఖ్యంగా చదువులు విషయంలో ఆడపిల్లల్ని, మగ పిల్లల్ని వేరువేరుగా చదివించడంలో వివక్షత కనిపిస్తుందన్నారు. ఇటువంటి అసమానతలు రూపుమాపుటకు మహిళలు సంఘటితం అవడం ఒక్కటే పరిష్కారమని చెప్పారు..

యుటిఎఫ్ యన్.టి.ఆర్ జిల్లా సహధ్యక్షులు డి.అపర్ణ, రాష్ట్ర కార్యదర్శి యస్.పి.మనోహర్ కుమార్, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసరావు, ఏ సుందరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం. కృష్ణయ్య జిల్లా కార్యదర్శులు పి. భవాని, ఏ. అనంత కుమార్, మండల నాయకులు ఎం. లలితశ్రీ, జానకి, యోగేశ్వరి, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ ఏ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎన్.టి.ఆర్. జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ అంశాల మీద పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేటికీ సమానత్వాన్ని పొందలేకపోతున్నారని సమైక్య ఉద్యమాలతోనే సమానత్వాన్ని సాధించుకోగలరని బెతూన్ నర్సింగ్ హెూం వైద్యులు డాక్టర్ ఎన్.ఉదయని తెలిపారు. ఒంగోలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఐద్వా, యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు మార్చి 10న ఐద్వా జిల్లా నాయకురాలు బి. రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సభలో ఉదయని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన నేటికీ మహిళలు వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, అంతరిక్షంలోకి కూడా మహిళలు పయనిస్తున్న స్థితిలో మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు పెరగటం విచారకరమన్నారు.

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుంచే దేశంలో మహిళా ఉద్యమాలు సాగాయన్నారు. సనాతన సాంప్రదాయాలను ప్రతిఘటిస్తూ సాగిన ఆ ఉద్యమాలే మహిళలకు కొన్ని హక్కులు, చట్టాలు సాధించి పెట్టాయన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కొందరు ఒక వేడుకల జరుపుతున్నారన్నారు. అనేక ఉద్యమాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా వేదిక ఏర్పడిందన్నారు. సభలో యు.కళ్యాణి, యుటిఎఫ్ నాయకురాలు ఝాన్సీ, ఐద్వా నాయకురాలు ఆళ్ల సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

### కృష్ణ




**తోట్లవల్లూరు :** యుటియఫ్ కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళదినోత్సవం వేడుకలలో వివిధ రంగాలకు చెందిన 13 మంది మహిళలకు సావిత్రిభాయ్ పూలే చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ వేడుకలలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్, జిల్లా కార్యదర్శి అబ్దుల్ హబీబ్, మండల అధ్యక్షురాలు సిహెచ్. మైధిలి, ప్రధాన కార్యదర్శి కుమారి ఎం. విజయశ్రీ పాల్గొన్నారు.

### ప్రకాశం



### నెల్లూరు



**కావలి :** పట్టణంలోని హ్యాండ్లూమ్ కళ్యాణ మండపంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవానికి యుటిఎఫ్ జిల్లా నాయకులు జి. కళ్యాణి అధ్యక్షత వహించారు.

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి మాట్లాడుతూ ఈ సంవత్సరం మహిళా దినోత్సవానికి సంబంధించి ఇన్స్పైర్ ఇంక్లూజివ్ అని థీమ్ తో అంతర్జాతీయ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారన్నారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు బాలభవన్ డైరెక్టర్ సుభద్ర దేవి, మహిళా సంఘం నాయకురాలు చాకలికొండ శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతి శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రమాదేవి, జిల్లా కార్యదర్శులు బి.మాధవ రావు, కె.భారతి, జిల్లా నాయకులు సిఆర్ఎం లక్ష్మి, ప్రాంతీయ మండలాల మహిళ ఉపాధ్యక్షులు స్వర్ణలత, శ్రీదేవి, సుమతీ దేవి, రాజేశ్వరి, విజయ, ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు, మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి



**సూళ్లూరుపేట :** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం యుటిఎఫ్ జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ కే.ఎం.ఎస్.సునీల అధ్యక్షతన మార్చి 8న జరిగింది. యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక, సిఐటియు తడ, సూళ్లూరుపేట, దొరవారి సత్రం మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారి వారి రంగాలలో విశిష్ట సేవలు అందించిన మహిళలకు ఉత్తమ సేవ పురస్కారాలు అందించారు.

ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ విటపు బాల సుబ్రమణ్యం విశిష్ట అతిథిగా విచ్చేసి సందేశం ఇచ్చారు. మాజీ రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్, తిరుపతి జిల్లా ఐద్వా నాయకురాలు డాక్టర్ సాయి లక్ష్మి,యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కే.శేఖర్,జిల్లా అధ్యక్షుడు జి.జె.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కే.ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్. నాయుడు,సహ అధ్యక్షులు కందల శ్రీదేవి, జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఎస్.చెంగయ్య, సిఐటియు సూళ్లూరుపేట మండల కార్యదర్శి కె.లక్ష్మయ్య, ఏపీఎస్ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్. మహిళా కమిటీ నాయకురాలు వి.భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు లక్ష్మి, జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ ఆర్.లక్ష్మి మొదలగు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు



**పలమనేరు :** మహిళా ఉపాధ్యాయినులు పాఠాల బోధనలో ఎంత బాధ్యతతో ఉంటారో, అదే విధంగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన్నప్పుడే, గురజాడ వారు చెప్పిన 'ఆధునిక మహిళ చరిత్ర తిరగరాస్తుంది' అన్నమాట నిజమవుతుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.దీనావతి అన్నారు.

పలమనేరులోని బాలిక ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ పలమనేరు డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవంలో మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా గతంలో మెరుగైన పని పరిస్థితులు, పని గంటల తగ్గింపు, వేతనాల పెంపు, సమానత్వం కోసం జరిగిన అనేక ఉద్యమాల ఫలితంగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. కుటుంబ నిర్వహణలో, ఉద్యోగంలో అన్నింటా ముందుండే స్త్రీలు ఉద్యమాలలో కూడా కీలకపాత్ర పోషించాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగండన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపి ప్రకాష్, జిల్లా నాయకులు కృష్ణమూర్తి, బాబు, ప్రసన్నకుమార్, శశి కుమార్, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ ప్రసాద్, ప్రజా సంఘాల సభ్యులు ఓబుల్ రాజు, గిరిధర గుప్తా, డివిజన్ నాయకులు వేమచంద్రా రెడ్డి, కోదండ రెడ్డి, హరికృష్ణ, మురళి హరినాథ్, చెన్నకేశవులు, శేఖర్, మునిరాజా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడప

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో కడప నగరం, శంకరాపురంలోని స్కౌట్స్ హాలు నందు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాతరాణి అధ్యక్షతన మహిళా సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి ఎం.అనురాధ మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో రాణించడం శుభ పరిణామన్నారు. మహిళాభివృద్ధి విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి డి.ప్రమీల లు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో కూడా స్త్రీల పట్ల వివక్ష, చిన్న చూపు తగదన్నారు. నేటికీ స్త్రీల పట్ల అఘాయిత్యాలు, లైంగిక దాడులు జరగడం సమాజానికి మాయని మచ్చ లాంటిదన్నారు. స్త్రీలు విద్య ద్వారా చైతన్యవంతులై తమ పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను, హింసను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

ఈ కారక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు, జయనగర్ కాలనీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు.భాగ్యవతి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.పర్వీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరీ, నాయకులు ఏ.డి.దేవదత్తం, రమణమ్మ, శివకుమారి, వాణి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల

**ప్యాపిలి :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే సాంఘిక గురుకుల పాఠశాలలో రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం




## తిరుపతి జిల్లాలో
# కుటుంబ సంక్షేమ పథకం ప్రారంభం

రాష్ట్ర కార్యదర్శి మరియు తిరుపతి జిల్లా కుటుంబ సంక్షేమ పథకం చైర్మన్ ఎస్ ఎస్ నాయుడు అధ్యక్షతన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఫిబ్రవరి ఒకటో తేదీన కుటుంబ సంక్షేమ సంఘం పథకం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు నవకోటేశ్వరరావు, జివి రమణ, తిరుపతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి జె రాజశేఖర్, కె ముత్యాల రెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి శేషులు, చలపతి శర్మ లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక స్పృహలో భాగంగా, యుటిఎఫ్ సంఘ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ఈ పథకాన్ని తిరుపతి జిల్లాలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఈ పథకాన్ని ప్రారంభించడానికి, అమలులోకి తీసుకురావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు మాట్లాడుతూ చాలా తక్కువ సమయంలో ఇప్పటివరకు 1900 మంది సభ్యులుగా నమోదు కావడం జరిగిందన్నారు.

కుటుంబ సంక్షేమ పథకం కోశాధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తున్న నాలుగవ జిల్లాగా తిరుపతి జిల్లా ఉండడం జిల్లా నాయకులు, మండలాల నాయకత్వం సమిష్టి కృషివలనే ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతున్న దన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు సహాయ సహకారాలు అందించి పథక పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమం కు జిల్లా సహాధ్యక్షులు కె యస్ బి సూర్య ప్రకాష్, కె శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, కుమార స్వామి, మోహన్ బాబు, పద్మజ, సుధీర్, ప్రభాకర్, వెంకటకృష్ణ, ఓ విజయ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు రామ్మూర్తి రాజు, ఆది నారాయణ, కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు, సబ్ కమిటీ కన్వీనర్లు, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, మహిళలు స్వతంత్ర భావాలతో అడుగులు వేస్తూ ముందుకు సాగాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వజ్ఞ మూర్తి, రమేష్ నాయుడు, మధు, చంద్ర మోహన్, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**




**ఎమ్మిగనూరు** : మార్చి 9న పట్టణంలోని వీవర్స్ కాలనీలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు యుటిఎఫ్ మహిళా నాయకత్వం జి.శ్రీదేవి అధ్యక్షతన మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ లక్షలాది మంది మహిళలు కనీస వేతనాలు, ఉపాధి, ఉద్యోగ భద్రత,హింస లేని సమాజం కోసం పోరాడుతున్నారు ఈ సమస్యలన్నీ సమస్త కార్మిక వర్గం హక్కులు విజయంతో సంక్షేమంతో ముడిపడి ఉన్నాయన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు యన్. నాగమణి, జిల్లా సహాధ్యక్షులు బి. జీవిత, యం.కె. విజయ లక్ష్మి, బి. ఉమా, యస్. సుమలత, నాగస్వర్ణలత, అరవిందమ్మ, నిర్మలమ్మ , విక్టోరియా, అనురాధ, ద్రాక్షమ్మ, సువర్ణమ్మ,, వినీలా, సుశీలమ్మ,కె .జయమ్మ, సరళ, షాహిన్ భాను, గిరిజా దేవి, విమలత, మంజుల, సుల్తానాను మియమ్, చిట్టెమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

UTF ఉద్యమ వార్తలు

# జిల్లా సమావేశాలు

**శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లా యుటిఎఫ్ ఆఫీస్ బేరర్స్ సమావేశం మార్చి 17న యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు అధ్యక్షత న జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా, తెలుగుజాతి ఐక్యతకు చిహ్నంగా యూటీఎఫ్ స్థాపనలో క్రియాశీలకంగా పనిచేసిన ఆదర్శ జీవి అప్పారి అని కొనియాడారు. ఆరోజు ఉద్యోగులకు సంఘం పెట్టుకొనే హక్కు లేనికాలంలో, ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి రాష్ట్ర వ్యాప్త ఉద్య మంగా మలచడంలో కీలక భూమిక అప్పారి పోషించడం జరిగిందని తెలిపారు. మార్చి 24న ఏవిఎస్ స్మారక సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్య ఉపాధ్యాయులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, వాటిని ఇప్పటికీ చెల్లించకపోవడం పట్ల తీవ్ర నిరసన తెలిపారు. కమిటీ వేసిన ఐ.ఆర్. 30% వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లండ బాబూరావు, బి. శ్రీరామమూర్తి మాట్లాడుతూ యుఎఫ్ చేస్తున్న'ఓట్ ఫర్ ఓపిస్'ని విస్తృతంగా ప్రచారం చేయాలని, 24న జరుగుతున్న రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షులు బి. ధనలక్ష్మి, కె. దాలయ్య, కోశాధికారి బి.రవికుమార్, కార్యదర్శులు హెచ్.అన్నాజీ రావు, పి.సూర్యప్రకాష్, జి.శారద, ఎస్. స్వర్ణకుమారి, ఎం.వి. రమణ, పి.మురళీధర్, బి.గౌరీశ్వరావు, బి.శంకర్రావు, జి.శ్రీరామ చంద్రమూర్తిలు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

**రాజమండ్రి** : పాత పెన్షన్ విధానం(ఓపిఎస్)ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన వారికే వచ్చే ఎన్నికల్లో ఉద్యోగుల, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం యుటిఎఫ్ హెూమ్‌లో మార్చి 4న యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు పాత పెన్షన్ అమలు చేస్తామని హామీ ఇచ్చాయన్నారు. మిగిలిన పార్టీలూ దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.అరుణ కుమారి మాట్లాడుతూ రాజకీయ నాయకుల భవిష్యత్తును నిర్ణయించేది ఓటేనని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకని ఆయా పార్టీలు పింఛను విధానంపై స్పష్టత ఇవ్వాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ 12వ పిఆర్సి నివేదిక వచ్చేలోపు రాష్ట్రంలోని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పిఆర్సిలో జరిగిన నష్టాన్ని పూడ్చాలని తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఐ.రాంబాబు, బిఎం.విజయగౌరి, కోశాధికారి ఇవిఎస్ఆర్.ప్రసాద్, జిల్లా కార్యదర్శులు శ్రీమణి కె.రమేష్‌బాబు, వివి.రమణ, దయానిధి, మనోజ్‌కుమార్, కెవిఎస్.ప్రకాష్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఐడి కెడి.రాజేశ్వరి, ఐక్య ఉపాధ్యాయ పత్రిక విభాగం ఎడిటర్ చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఏలూరు**



ఒపిఎస్ సాధన కోసం వివిధ రూపాల్లో ఉద్యమించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్ పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మార్చి 3న జిల్లా అధ్యక్షులు ముస్తఫా అధ్యక్షతన జరిగింది. రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ నెల పదో తేదీ వరకూ అన్ని పాఠశాలలు, ఆఫీసుల్లో 'ఓట్ ఫర్ ఒపిఎస్' బుక్లెట్స్, స్టిక్కర్లతో ప్రచారం సాగిస్తామన్నారు.

యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలు మండల, జిల్లాస్థాయిలో పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాబ్జీ స్మారక భవన నిర్మాణానికి విరాళమిచ్చిన పెదపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు యువి. సత్యనారాయణను అభినందించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, జిల్లా గౌరవాధ్యక్షులు శ్యాంబాబు, జిల్లా సహాధ్యక్షులు వి. కనకదుర్గ, జిల్లా కోశాధికారి జివి.రంగమోహన్, జిల్లా కార్యదర్శి రాంబాబు, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, నేతలు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

యు టి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం విజయవాడలో జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది. యు.టి.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి యస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ ఎవరైతే పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తారని హామీ ఇస్తారో వారికి మాత్రమే వచ్చే ఏప్రియల్ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగుల ఓటు ఉంటుందని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ 12వ పి.ఆర్సి కమిటీ నివేదిక వచ్చేలోపు ఉద్యోగులకి ఆనవాయితీ ప్రకారం 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య, జిల్లా సహాధ్యక్షురాలు శ్రీమతి డి.అపర్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బీ.సీ.హెచ్. సూర్యనారాయణ డి హరి ప్రసాద్, కే సుధానంద్, పి.భవాని, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ ఏ.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఓటు ద్వారా ప్రభుత్వానికి సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమ కుమారి అన్నారు. మార్చి 3న స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయం లో నిర్వహించిన సంఘం ఆఫీసు బేరర్స్ సమావేశంలో కుసుమ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం 13 సార్లు చర్చలు జరిపి ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదన్నారు.

ఉద్యోగులకు చెల్లించాల్సిన దాదాపు రూ.20 వేల కోట్లు బకాయిలు చెల్లించటానికి ప్రభుత్వం సిద్ధం కావాలన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. ఆదిలక్ష్మి, ఎం. కళాధర్ మాట్లాడుతూ హైస్కూల్స్ 3,4,5 తరగతుల విలీనం రద్దు చేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి. వి.శ్రీనివాస్, సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, ఎఎల్.శివపార్వతి, కోశాధికారి ఎమి.దౌలా తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**



ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు దోహదపడే పాత పెన్షను విధానాన్ని (ఒపిఎస్) అమలు చేసే వారికే రానున్న ఎన్నికల్లో ఓటు వేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో యుటిఎఫ్ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఒ. వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 33 సంవత్సరాలు పనిచేసే గవర్నమెంట్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు భద్రతగా ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1-9-2004 నుంచి సిపిఎస్ విధానాన్ని అమలులోకి తెచ్చినటుల తెలిపారు. ఈ విధానంగా వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థికంగా చితికి పోతారన్నారు. ఈ విధానం రద్దు చేయాలని రెండు దశాబ్దాలుగా యుటిఎఫ్ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఇటీవల మరణించిన మరిపూడి మండలం శివరాయునిపేట ఏపి ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడు పొదిలి శంకర్ కుటుంబ సభ్యులకు యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం ద్వారా రూ.1,50,000 చెక్కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, కోశాధికారి చిన్నస్వామి, రాష్ట్ర మాజీ కార్యదర్శి మీగడ వెంకటేశ్వర రెడ్డి, పెన్షనర్స్ నాయకులు కష్ణమూర్తి, శేషయ్య, జిల్లా కార్యదర్శులు బాల వెంకటేశ్వర్లు, ఖాజా రహమతుల్లా, టి,రమణారెడ్డి, పి.రమణారెడ్డి, పి.ప్రభాకర్రావు, టి.రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ బివి.నరసింహారావు, బి.శ్రీరాములు, ఎ. పోతులూరయ్య, ఆర్. నారాయణ, పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి, పాలడుగు వెంకటేశ్వర్లు, ఎస్. కామేశ్వరరావు, లింగయ్య, కోటేశ్వరరావు, మహిళా నాయకులు జ్యోతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యారంగ సంస్కరణల వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా? ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుంది లాంటి కారణాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు కోరారు.

నెల్లూరుజిల్లా యుటియఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా కార్యవర్గం వి.వి. శేషులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందిస్తామని అంతర్జాతీయ విద్యార్థిగా తయారు చేయటం లక్ష్యంతో విద్యారంగ సంస్కరణలు ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం చెప్పిందని, ఆచరణలో ఆ లక్ష్యం వైపు ఈ సంస్కరణలు ఉన్నాయా లేదా అనేది ప్రభుత్వం కనీసం సమీక్ష కూడా చేయటం లేదని విమర్శించారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చలపతి శర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఏం సి అచ్చయ్య, కోశాధికారి మురళీధర్ రావు,జిల్లా కార్యదర్శులు కే నాగిరెడ్డి గంగాధర్ తిరుపతయ్య ఖాజావలి సురేంద్రబాబు రవిబాబు బాలరాగయ్య, ఎన్ మధుసూదనరావు, సుభాషిని, మాధవ రావు, కే వెంకటేశ్వర్లు, పి వెంకటేశ్వర్లు, ఇ.వి. నారాయణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా జీతాల చెల్లింపు ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

School Education - APMS - Merging of regular teaching staff of Model Schools in Commissionerate of School Education and payment of salaries through "010-Salaries" Head of Account - Orders - Issued.

**SCHOOL EDUCATION (PROG.III) DEPARTMENT**

**G.O.Ms.No.23** **Dated: 15.03.2024**

**Read the following:-**

1. G.O.Ms.No.254, Fin.(SMPC-I) Deptt, dt: 03.12.2011.
2. G.O.Rt.No.245, S.E.(Prog-1), Dt.22.12.2015.
3. G.O.Ms.No.37, Finance (HR-II) Dept., Dt.24.03.2022.
4. Govt. Memo. No. 2308839/2023-Prog.III, Dt. 27.12.2023.
5. From the CSE, Lr.Re.No. ESE02-11021/129/2018-MODAL SCHOOL-CSE, Dated: 04.01.2024.
6. From the CSE, Lr.Re.No. ESE02-11021/129/2018-MODAL SCHOOL-CSE, Dated: 06.03.2024.

***

**ORDER:**

The Model Schools Scheme was a Centrally Sponsored Scheme contemplated by the Government of India in 2009 to establish 6000 Model Schools throughout the country with standards on par with the Kendriya Vidyalayas template in Educationally Backward Blocks to promote and strengthen the Secondary Education with matching share of Central Government and State Government funding in the ratio 75: 25. Accordingly, 355 EBB Mandals were identified and approved by Government of India, to establish Model Schools in each identified mandal in combined State under Phase-I. Thus, 163 Model Schools were allotted in Andhra Pradesh (After Bifurcation) under Andhra Pradesh Secondary Education Society (Regd.No.660/ 2009) with classes 6th to Intermediate with English medium of instruction, from the academic year 2013-14. Out of the Direct Recruitment teaching posts, 3,260 posts were allotted to the State of A. P

2. In the G.O. 1st read above, Government have created and sanctioned teaching, non-teaching and outsourcing posts at State level, District Level and school level for the Model Schools with the pay scales, for 163 Model Schools.
3. Further, the Government of India has delinked the scheme of Model Schools from the support of the Government of India. As such, the APMS scheme stands transferred to the States/ UTs for further appropriate action from the year 2015-16. Ever since, the APMS Society has been fully funded by the AP Govt. budget support. In the G.O. 2nd read above, Government have provided additional budget for providing salaries to the staff, under the subHead of Account 310/312 (Grant-in · aid). Subsequently, the Head of Account changed into 060/061 (Grant-in-aid).
4. In the G.O. 3rd read above, orders were issued suppressing 4,764 surplus SGT posts (which was already in regular scale and under the Salary head of "010") in order to sustain/continue the 3,260 teaching posts in Model Schools in the state (163 Principals, 1,956 PGTs and 1,141 TGTs).
5. The Commissioner of School Education, in his letter 6th read above, has submitted the following, for consideration of the proposal:-
   i. In School Education, the Mandal parishad / Panchayat Raj teachers who were earlier drawing salaries under the Head of Account" 311/312" (Grant-in-aid) were considered by Government and brought under the salary Head of "010" i.e., regular salary head in 1989/ 90.
   ii. In Municipal Administration (now in Education) the Municipal teachers, were drawing salaries under Grant-in-aid head "310/312" and the Government considered their request and brought them under the Head of Account of "010", now being paid regular salary on par with Government teachers, since 2010/ 2011.
6. The Commissioner of School Education, has therefore, requested the Government (i) to merge the employees of AP Model Schools in Commissionerate of School Education, as a separate unit/cadre, since the service conditions are similar to the Government teachers, and (ii) to take their services into the Government and to pay salaries to the teachers under the salary head "O 10" on par with the Government teachers, Panchayat/ Municipal teachers.
7. Government, after examining the matter in detail, observed that, the APMS teaching staff are getting salaries 100% by the AP Government funding.

